RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 294 పేజీలు - 08 మంగళవారం 16 సెప్టెంబర్ 2025

## 20 ఏళ్లు దాటిన వాహనాల రిజిస్ట్రేషన్ ఫీజు భారీగా పెంపు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,సెప్టెంబరు15:** కాలం చెల్లిన వాహనాలు (20 ఏళ్లు దాటిన) వాహనాల పునరుద్ధరణ కోసం రిజిస్ట్రేషన్ చేసుకునే ఛార్జీలను భారీగా పెంచుతూ కేంద్ర ఉపరితల రవాణా శాఖ నిర్ణయం తీసుకుంది. కేంద్ర ప్రభుత్వం మోటార్ వాహనాల చట్టం కింద నూతన నియమాలను జారీ చేసింది. 20 సంవత్సరాలు దాటిన వాహనాల రిజిస్ట్రేషన్ పునరుద్ధరణకు భారీగా ఫీజులు విధిస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. ఇందులో దివ్యాంగుల వాహన రిజిస్ట్రేషన్ ఫీజు గతంలో రూ. 100లు ఉండగా, ప్రస్తుతం అదే ఫీజును కొనసాగించింది. ఇక, త్రీ వీలర్లు, క్వాడ్రిసైకిళ్లకు గతంలో రూ. 3,500 లు ఉండగా ఇప్పుడు ఆ ఫీజును రూ. 5వేలకు పెంచింది. దిగుమతి చేసుకున్న వాహనాలకు గరిష్టంగా రూ. 80వేల ఫీజుగా నిర్ణయించింది. **20 ఏళ్లు దాటిన వాహనాల రిజిస్ట్రేషన్ ఛార్జీలు ఇలా** దివ్యాంగుల వాహనాలకు రూ.100లు, మోటార్ సైకిళ్లకు రూ.2,000లు, త్రీ వీలర్లు, క్వాడ్రిసైకిళ్లకు రూ.5,000లు, లైట్ మోటార్ వాహనాలకు రూ.10,000లు, దిగుమతి చేసిన రెండు, మూడు చక్రాల వాహనాలకు రూ.20,000లు, దిగుమతి చేసిన నాలుగు లేదా అంతకంటే ఎక్కువ చక్రాల వాహనాలకు రూ.80,000లు, మిగతా వాహనాలకు రూ.12,000ల ఫీజులను పెంచుతూ నిర్ణయం తీసుకుంది.

# వక్ఫ్ సవరణ చట్టంపై స్టే ఇవ్వలేం

**చట్టంలోని కీలక ప్రొవిజన్ ను నిలిపివేస్తూ ఆదేశాలు**

**మొత్తంగా చట్టంపై స్టే ఇవ్వాలన్న అభ్యర్థనను తోసిపుచ్చిన కోర్టు**

**వక్ఫ్ బోర్డులో ముస్లింలే మెజారిటీ సంఖ్యలో ఉండాలని వ్యాఖ్య**




**తొలి అక్షరం/న్యూఢిల్లీ,సెప్టెంబరు15:** వక్ఫ్ (సవరణ) చట్టం–2025 పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ రోజు కీలక తీర్పు వెలువరించింది. ఈ చట్టంలోని ముఖ్యమైన ప్రొవిజన్ ను నిలిపివేసింది. అయితే, మొత్తంగా చట్టంపై స్టే విధించాలంటూ పిటిషన్ దారులు చేసిన అభ్యర్థనను కోర్టు తోసిపుచ్చింది. వక్ఫ్ చట్టానికి చేసిన సవరణలో భాగంగా 'కనీసం ఐదేళ్లు ఇస్లాంను అనుసరించిన వ్యక్తి మాత్రమే ఆస్తిని వక్ఫ్ చేయడానికి అవకాశం ఉంటుంది' మిగతా 2లో...

# భారత్‌కు అండగా రష్యా

## అమెరికా వార్నింగ్‌లు బేఖాతరు..

- భారత వస్తువులపై అమెరికా భారీ సుంకాలు
- రష్యా నుంచి చమురు కొనుగోళ్లపై ఆగ్రహం
- భారత్‌కు అండగా నిలిచిన రష్యా
- తమ మైత్రిని ఎవరూ విడదీయలేరన్న మాస్కో
- అమెరికా ఒత్తిళ్లను పట్టించుకోని భారత్




# టెండర్లు పిలవండి

## వీధి దీపాల నిర్వహణ - పెద్ద కంపెనీల నుంచి టెండర్ల ఆహ్వానం

**సోలార్ పవర్‌పై సాధ్యాసాధ్యాల పరిశీలన**

**ఐఐటి సంస్థలతో ఆడిటింగ్ జరిపేలా చర్యలు**

**అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశం**



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబరు15:** వీధిదీపాల నిర్వహణ కోసం పెద్ద కంపెనీల నుంచి వెంటనే టెండర్స్ పిలవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. సోమవారం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మున్సిపల్, పంచాయతీ రాజ్, జీహెచ్ఎంసీ అధికారులతో సీఎం రేవత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహిచారు. ఈ సమావేశంలో అధికారులకు పలు అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేశారు. వీధి దీపాలకు సోలార్ పవర్‌ను వినియోగించడంపైన సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సూచించారు. ఐఐటీ లాంటి సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని మార్గనిర్దేశర చేశారు. రాష్ట్రంలోని అన్ని వీధిదీపాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేయాలని ఆదేశించారు. ఏఐతో ఎప్పటికప్పుడు విశ్లేషణ చేయాలని సూచించారు. గ్రామాల్లో వీధిదీపాల నిర్వహణను గ్రామ పంచాయతీకి అప్పగించాలని మార్గనిర్దేశం చేశారు . రాష్ట్రంలో వీధిదీపాల ఏర్పాటు–, నిర్వహణలో సమూల మార్పులు తీసుకురావాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేమ నరేందర్‌రెడ్డి, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, మిగతా 2లో...




# సాంకేతికతతో పాటే నియంత్రణ పరుగెత్తాలి

**కృత్రిమ మేధపై కేంద్రం నిర్మల సీతారామన్**

**ఆవిష్కరణలను అడ్డుకోని రీతిలో నిబంధనలు ఉండాలని స్పష్టీకరణ**

**ఏఐలో భారత్ నాయకత్వ పాత్ర పోషించడమే లక్ష్యమన్న కేంద్ర మంత్రి**

**ఉద్యోగాలపై ఏఐ ప్రభావాన్ని జాగ్రత్తగా అంచనా వేయాలని సూచన**

**నీతి ఆయోగ్ నివేదిక విడుదల కార్యక్రమంలో మంత్రి కీలక వ్యాఖ్యలు**



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,సెప్టెంబరు15:** కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) సాంకేతికత ఒక స్ప్రింటర్ వలె వేగంగా పరుగెడుతోందని, దానికి అనుగుణంగా నియంత్రణ వ్యవస్థ కూడా అంతే వేగంతో కదలాల్సి ఉంటుందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. నూతన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూనే నైతిక విలువలను విస్మరించకుండా మిగతా 2లో...

## కాలేజీ యాజమాన్యాల తీరుపై ప్రభుత్వం ఆగ్రహం


**ఫీజు రియంబర్స్‌మెంట్‌పై సర్కార్ పరిశీలన**

**సిఎం రేవంత్‌తో భట్టి, శ్రీదర్ బాబుల సమీక్ష**



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబరు15:** ఫీజు రియంబర్స్‌మెంట్‌పై కాలేజీ యాజమాన్యాల తీరుపై ప్రభుత్వం ఆగ్రహంగా ఉంది. కాలేజీల బంద్‌తో డిప్యూటి సిఎం భట్టి, మంత్రి శ్రీధర్ బాబులు సిఎం రేవంత్‌తో చర్చించారు మిగతా2లో...

## సిఎం రేవంత్‌తో యూస్ కాన్సూల్ జనరల్ విలయమ్స్ భేటీ



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబరు15 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని యూఎస్ కాన్సులేట్ కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్ కలిసారు. తెలంగాణ అభివృద్ధి, తదితర అంశాలను వీరు చర్చించారు. ఇఈవలే విలియమ్స్ హైదరాబాద్ కాన్సూల్జనరల్‌గా బాధ్యతలు స్వీకరించారు.

# కాంగ్రెస్ వచ్చాక హైదరాబాద్ అనాథ అయిపోయింది

## జూబ్లీహిల్స్‌లో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్

**గొడవలు సహజం.. బజారున పడొద్దు: కేటీఆర్**

**విభేదాలను సామరస్యంగా పరిష్కరించుకోవాలన్న కేటీఆర్**

**కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం**

**హైదరాబాద్ అనాథ అయిపోయిందంటూ ఆవేదన**


**వర్షాలకు ముగ్గురు చనిపోయినా మంత్రులు పట్టించుకోలేదని విమర్శ**



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబరు15 :** "ఒక ఇంట్లో ఉన్నప్పుడు చిన్నచిన్న గొడవలు సహజం. వాటిని సామరస్యంగా పరిష్కరించుకోవాలి కానీ, బజారున పడి కొట్లాడుకోవద్దు. కలిసికట్టుగా పనిచేయాలి" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. జూబ్లీహిల్స్‌లో పార్టీ కార్యకర్తలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హైదరాబాద్ నగరం అనాథగా మారిందని, నగరాన్ని పట్టించుకునే నాథుడే కరవయ్యాడని తీవ్రం గా ధ్వజమెత్తారు. వర్షాలకు నగరంలో ముగ్గురు యువకులు కొట్టుకుపోయి మరణిస్తే వారిని పరామర్శించేందుకు ఒక్క మంత్రి కూడా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్ని కల కోసం ముగ్గురు మంత్రులను నియమించిన ప్రభుత్వం, మిగతా 2లో...

# అక్రిడేషన్ కార్డులపై విధివిధాలు రూపొందించాలి

**అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ కార్డులు -అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి ఆదేశం**



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబరు15 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ కార్డులు అందేలా విధివిధానాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో హోమ్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రవి గుప్తా, ప్రెస్ అకాడమి ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, ఐపిఆర్ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక, సీపీఆర్వో జి. మల్సూర్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ప్రధానంగా అక్రిడిటేషన్ పాలసీ, జర్నలిస్ట్‌ల హెల్త్ పాలసీ, జర్నలిస్టుల అవార్డులు, జర్నలిస్టులపై దాడులకు సంబంధించి హైపవర్ కమిటీ– తదతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. మంత్రి మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడులు జరగకుండా ప్రభుత్వం అన్నీ చర్యలు తీసుకుంటు–ందని, ఇందుకోసం హై పవర్ కమిటీ–ని కూడా పునరుద్ధరించాలని నిర్ణయించినట్లు మిగతా2లో...

# సాంకేతికతతో పాటే నియంత్రణ పరుగెత్తాలి

(మొదటి పేజీ తరువాయి)
బాధ్యతాయుతమైన వినియోగాన్ని నిర్ధారించాల్సిన అవసరం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు.సోమవారం ఢిల్లీలో నీతి ఆయోగ్ రూపొందించిన "వికసిత భారత్ కోసం ఏఐ: ఆర్థిక వృద్ధికి అవకాశాలు" అనే నివేదికను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కృత్రిమ మేధ నిరంతరం అభివృద్ధి చెందుతున్న సాంకేతికత అని, దాని విషయంలో ఎంతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. "సాంకేతికతను పూర్తిగా తుడిచిపెట్టేలా నియంత్రణ ఉండకూడదు. బాధ్యతాయుతమైన వినియోగాన్ని ప్రోత్సహించేందుకే మాకు నిబంధనలు అవసరం" అని ఆమె వివరించారు.ఏఐ రంగంలో ప్రపంచ పరిణామాలకు అనుగుణంగా వెళ్లడమే కాకుండా ఈ సాంకేతికత వినియోగంలో భారత్ నాయకత్వ పాత్ర పోషించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ దిశగా నాస్కామ్ వంటి భాగస్వామ్య పక్షాలతో ప్రభుత్వం నిరంతరం చర్చిస్తోందని అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన విధంగా విద్య, వ్యవసాయం, ఆరోగ్యం, పట్టణ మౌలిక సదుపాయాల వంటి రంగాల్లో ప్రత్యేక ఏఐ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు గుర్తుచేశారు. మెరుగైన నగరాలు, జీవన ప్రమాణాల కోసం ఏఐ పరిష్కారాలను అందించాలని ఆమె ఆకాంక్షించారు.అదే సమయంలో ఏఐ వల్ల ఎదురయ్యే సవాళ్ల పట్ల కూడా మంత్రి హెచ్చరించారు. ముఖ్యంగా ఉద్యోగాలపై దాని ప్రభావాన్ని జాగ్రత్తగా గమనించాలని, దేశ జనాభా ప్రయోజనానికి ఎలాంటి నష్టం కలగకుండా చూసుకోవాలని అన్నారు. వివిధ ఏఐ అప్లికేషన్లను పరీక్షించేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ఒక ప్రత్యేక శాండ్‌బాక్స్‌ను అభివృద్ధి చేస్తోందని ఆమె వెల్లడించారు. వికసిత భారత్ లక్ష్య సాధనలో ఏఐ కీలక పాత్ర పోషిస్తుందని, అయితే ఆ ప్రయాణం బాధ్యతాయుతంగా సాగాలని ఆమె పునరుద్ఘాటించారు.

# కాంగ్రెస్ వచ్చాక హైదరాబాద్ అనాథ అయిపోయింది

(మొదటి పేజీ తరువాయి)
వర్షాలతో ఇబ్బందులు పడుతున్న ప్రజల కోసం ఎందుకు స్పందించడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. తాము 36 ఫ్లైఓవర్లు నిర్మిస్తే, ప్రస్తుత ప్రభుత్వం కనీసం రోడ్ల మీద గుంతలు కూడా పూడ్చలేని దుస్థితిలో ఉందని విమర్శించారు.రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపుతప్పాయని, నేరాల రేటు 41 శాతం పెరిగిందని ఆరోపించారు. చందానగర్‌లో పట్టపగలే ఒక నగల దుకాణంలో దోపిడీ జరగడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రారంభించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని తాము కొనసాగిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు లేవని చెప్పి దాన్ని మూసివేసిందని కేటీఆర్ మండిపడ్డారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటనతో 13 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడిందన్నారు. మిర్యాలగూడ కాంగ్రెస్ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి గన్‌మన్ ఒక లారీ యూరియాను బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకున్నాడని, గన్‌మనే ఇలా చేస్తే ఇక ఎమ్మెల్యే ఎంత అవినీతికి పాల్పడి ఉంటారో అర్థం చేసుకోవచ్చని ఆరోపించారు.కేసీఆర్ హయాంలో లక్ష మందికి ఇంటి పట్టాలు ఇస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం వేల ఇళ్లను కూలగొట్టిందని, ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా అని కేటీఆర్ నిలదీశారు. ఉపఎన్నికల తర్వాత ఇప్పుడు తిరుగుతున్న మంత్రులెవరూ కనిపించరని, ప్రజల కష్టాల కోసం పోరాడేది కేవలం బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు.

# భారత్‌కు అండగా రష్యా

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,సెప్టెంబరు15:** భారత వస్తువులపై అమెరికా భారీగా సుంకాలు విధిస్తూ ఒత్తిడి పెంచుతున్న కీలక తరుణంలో, రష్యా తన మిత్రదేశమైన భారత్‌కు అండగా నిలిచింది. ఇరు దేశాల మధ్య ఉన్న బంధం అత్యంత దృఢమైనదని, దానిని బలహీనపరిచే ఏ ప్రయత్నమైనా విఫలమవుతుందని మాస్కో స్పష్టం చేసింది. బయటి శక్తుల ఒత్తిళ్లకు, హెచ్చరికలకు భారత్ తలొగ్గకుండా సహకారాన్ని కొనసాగించడంపై రష్యా విదేశాంగ శాఖ ప్రశంసలు కురిపించింది.ఓ రష్యన్ అధికారి 'ఆర్టీ' వార్తా సంస్థతో మాట్లాడుతూ, మాస్కోతో సంబంధాల విషయంలో భారత్ ఎటువంటి సంకోచం లేకుండా నిబద్ధతతో ముందుకు సాగుతోందని కొనియాడారు. ఇరు దేశాల భాగస్వామ్యం స్థిరత్వం, విశ్వాసం పునాదులపై నిర్మితమైందని, స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగుతోందని ఆయన తెలిపారు.భారత ఉత్పత్తులపై అమెరికాలోని డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం 25 శాతం సుంకాలు విధించింది. దీనికి అదనంగా, రష్యా నుంచి ముడి చమురు కొనుగోళ్లకు సంబంధించిన దిగుమతులపై మరో 25 శాతం పన్ను వేసింది. దీంతో అమెరికా మార్కెట్లోకి ప్రవేశించే భారత ఎగుమతులపై మొత్తం 50 శాతం సుంకం పడుతోంది. ఇది ప్రపంచంలోనే అత్యధికం కావడం గమనార్హం. రష్యా నుంచి చమురు కొనడం ద్వారా ఉక్రెయిన్ విషయంలో మాస్కో చర్యలకు భారత్ సహకరిస్తోందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆరోపిస్తున్నారు.అమెరికా చర్యలను భారత్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఇవి అన్యాయమైనవని పేర్కొంది. అమెరికా, యూరప్ దేశాలు కూడా రష్యా నుంచి పెద్ద మొత్తంలో ఇంధనాన్ని కొనుగోలు చేస్తున్నాయని న్యూఢిల్లీ గుర్తు చేసింది. ఈ ఒత్తిళ్లు పెరుగుతున్నప్పటికీ, ప్రధాని నరేంద్ర మోదీ చైనాలోని టియాంజిన్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సదస్సుకు హాజరయ్యారు. చైనా, రష్యా నేతలతో కలిసి ఆయన ఈ వేదికపై కనిపించడం అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది.రక్షణ ఉత్పత్తులు, అంతరిక్ష పరిశోధన, అణు ఇంధనం, సంయుక్త ఆయిల్ ప్రాజెక్టులు వంటి కీలక రంగాల్లో ఇరు దేశాల మధ్య బలమైన సహకారం ఉందని రష్యా నొక్కి చెప్పింది.

# వక్ఫ్ సవరణ చట్టంపై స్టే ఇవ్వలేం

(మొదటి పేజీ తరువాయి)
అనే ప్రొవిజన్ ను కేంద్రం ఈ చట్టంలో చేర్చింది.ఈ ప్రొవిజన్ పై సుప్రీం కోర్టు తాజాగా స్పందిస్తూ.. ఒక వ్యక్తి ఇస్లాంను అనుసరిస్తున్నట్లు నిర్ణయించేలా నిబంధనలు తయారుచేసే వరకు దీనిని నిలిపివేస్తున్నట్లు పేర్కొంది. కాగా, ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ (సవరణ) చట్టం-2025ను పూర్తిగా నిలిపివేయాలని దాదాపు 100కు పైగా పిటిషన్లు సుప్రీంకోర్టులో దాఖలైన విషయం తెలిసిందే.వక్ఫ్ సవరణ చట్టంలో కొన్ని సెక్షన్లకు కొంత రక్షణ అవసరమని కోర్టు వ్యాఖ్యానించింది. వక్ఫ్ బోర్డులో ముస్లిం సభ్యుల సంఖ్య కచ్చితంగా మెజార్టీలో ఉండాలని పేర్కొంది. బోర్డ్ లేదా కౌన్సిల్ సీఈవోగా ముస్లిం సభ్యుడే ఉండాలని, మొత్తం సభ్యులలో ముస్లిమేతరుల సంఖ్య ముగ్గురు లేదా నలుగురికి పరిమితం చేయాలని సుప్రీంకోర్టు చెప్పింది.

# కాలేజీ యాజమాన్యాల తీరుపై ప్రభుత్వం ఆగ్రహం

(మొదటి పేజీ తరువాయి)ఈ క్రమంలో తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపు అంశం మరోసారి హాట్‌టాపిక్‌గా మారింది. ఈ విషయంలో సీఎం ఏ.రేవంత్ రెడ్డి, డిప్యూటీ-సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు కలిసి కీలకంగా చర్చించారు. ప్రభుత్వానికి అందిన సమాచారం ప్రకారం, గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో సిద్ధమైన విజిలెన్స్ రిపోర్ట్‌ను తిరిగి పరిశీలించాలని నిర్ణయం తీసుకున్నారు. ఆ రిపోర్ట్‌లో అనేక ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీలు నాణ్యతా ప్రమాణాలను పాటించకుండా, విద్యార్థులకు సౌకర్యాలు కల్పించకుండా ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని లాభాల కోసం వినియోగించు కున్నట్లు- స్పష్టంగా తేలినట్టు- తెలుస్తోంది. విద్యార్థి సంఘాలు కూడా ఈ రిపోర్ట్‌ను వెంటనే బహిర్గతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. కాలేజీలు విద్యా ప్రమాణాలను విస్మరించి బకాయిల చెల్లింపుల పేరుతో ప్రభుత్వాన్ని బ్లాక్‌మెయిల్ చేస్తున్నాయంటూ విద్యార్థి సంఘాలు తీవ్రంగా మండిపడుతున్నాయి. నకిలీ సిబ్బందిని చూపించి అనుమతులు పొందడం, సౌకర్యాలు కల్పించకుండా కోట్లు-దాచుకోవడం, తనిఖీలు తూతూమంత్రంగానే జరగడం వంటి అంశాలను వారు ప్రస్తావిస్తున్నారు. అంతేకాకుండా, కోట్ల రూపాయల నిధులు కాలేజీ యాజమాన్యాల మధ్య చేతులు మారుతున్నాయంటూ ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం విజిలెన్స్ రిపోర్ట్‌ను సమగ్రంగా పరిశీలిం చేందుకు సిద్ధమవుతోంది. అవసరమైతే అక్రమాలకు పాల్పడిన కాలేజీలపై కఠిన చర్యలు తీసుకోవచ్చని సంకేతాలు ఇస్తోంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపుల చర్చలు ఈసారి ఎటువంటి నిర్ణయానికి దారితీస్తాయో విద్యార్థులు, కాలేజీలు, తల్లిదండ్రులు ఆసక్తిగా గమనిస్తున్నారు.

# టెండర్లు పిలవండి

(మొదటి పేజీ తరువాయి)
సీఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్, పంచాయతీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్, మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి, కోర్ అర్బన్ ఏరియా మున్సిపల్ సెక్రటరీ ఇలంబర్తి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌తో పాటు- అనేక ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో వీధిదీపాల ఏర్పాటు-, నిర్వహణ కోసం పెద్ద కంపెనీల నుండి - టె-ండర్లను పిలవాలని సూచించారు. దీనివల్ల పారదర్శకత పెరిగి, సేవల నాణ్యత మెరుగుపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే, వీధిదీపాల కోసం సౌరశక్తి వినియోగం సాధ్యాసాధ్యాలను లోతుగా పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. వీధిదీపాల పనితీరును నిర్ధారించడానికి ఐఐటీ- వంటి ప్రతిష్టాత్మక సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని సీఎం ఆదేశించారు. అంతేకాకుండా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని వీధిదీపాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేసి, కేంద్రంగా పర్యవేక్షించే విధానాన్ని రూపొందించాలని సూచించారు. దీని ద్వారా ప్రతి దీపం స్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. వీధిదీపాల నిర్వహణలో ఆధునిక సాంకేతికతను ఉపయోగించాలని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. కృత్రిమ మేధస్సు ద్వారా ఎప్పటికప్పుడు విశ్లేషణ జరిపి, సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కారాలు తీసుకోవాలని సూచించారు. సీఎం రేవంత్ ప్రకారం, గ్రామీణ ప్రాంతాల్లో వీధిదీపాల నిర్వహణను పూర్తిగా గ్రామపంచాయతీలకే అప్పగించాలని నిర్ణయించారు. సర్పంచ్‌లకు దీపాల ఏర్పాటు-, నిర్వహణపై పూర్తి అధికారం ఇవ్వబడుతుంది. అయితే, ఈ పనులపై ఎంపీడీవో స్థాయిలో పర్యవేక్షణ ఉండాలని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి వీధిదీపం, ప్రతి పోల్‌పై సర్వే చేయాలని సీఎం ఆదేశించారు. దీని ద్వారా సమస్యలు, లోపాలు, అదనపు అవసరాలను గుర్తించి త్వరితగతిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటు-ందని అన్నారు. వీధిదీపాల వ్యవస్థను



ఆధునీకరించడానికి తీసుకుంటున్న ఈ చర్యలు రాబోయే రోజుల్లో రాష్ట్రానికి ఒక మోడల్‌గా నిలుస్తాయని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. పారదర్శక విధానాలు, సాంకేతిక ఆధారిత పర్యవేక్షణ, గ్రామీణ స్థాయి అధికారానికి బాధ్యత కల్పించడం ద్వారా వీధిదీపాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించగలమన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

# రాష్ట్రానికి సరపడా యూరియా కేటాయించండి

## కేంద్ర కార్యదర్శి రజత్ కుమార్ మిశ్రాకు తుమ్మల వినతి

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,సెప్టెంబర్ 15:** రాష్ట్ర అవసరాలకు సరిపడా యూరియా వీలైనంత త్వరగా కేటాయించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. ఈ మేరకు న్యూఢిల్లీ లో కేంద్ర ఎరువుల శాఖ కార్యదర్శి రజత్ కుమార్ మిశ్రాని కలిసి కోరినట్లు వెల్లడించారు. దేశీయ యూరియా ఉత్పత్తి ఆశించిన స్థాయిలో లేని నేపథ్యంలో విదేశాల నుండి దిగుమతియ్యే యూరియాలో రాష్ట్రానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని కార్యదర్శి తెలిపారు. తెలంగాణ రైతుల అవసరాలకు సరిపడా యూరియాను వీలైనంత త్వరగా కేటాయించి, పంపిణీ అయ్యేలా చూడాలని ఢిల్లీలోని కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ కార్యదర్శి రజత్ కుమార్ మిశ్రాను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా తెలంగాణ రైతులకు సరిపడా యూరియాను ఈ పది రోజుల్లో సరఫరా చేయాలని, వివిధ కారణాలతో యూరియా దిగుమతి ఆశించిన స్థాయిలో



లేదని మంత్రి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 'ప్రస్తుతం రాష్ట్రంలో సాగులో ఉన్న వరి, మొక్కజొన్న, పత్తి వంటి ప్రధాన పంటలకు యూరియా అత్యవసరం. ముఖ్యంగా ఈ పదిహేను రోజులు వ్యవసాయ సీజన్‌లో కీలకమైనవి. ఈ సమయంలో రైతులకు ఎరువులు అందుబాటు-లో లేకపోతే పంటలు తీవ్రంగా దెబ్బతింటాయి. అందువల్ల యూరియా సరఫరా నిరంతరంగా కొనసాగేలా చూడాలని కేంద్రాన్ని కోరాం' అని తెలిపారు. అలాగే అంతకు ముందు నెలల్లో ఏర్పడిన యూరియా లోటు-ను పూడ్చే విధంగా ఈ నెలలో 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కావాలని కోరామని చెప్పారు. అలాగే రానున్న 10 రోజుల్లో మరో లక్ష మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేయాలని కోరగా.. ఈ వారంలో 80 వేల మెట్రిక్ టన్నులను సరఫరా చేస్తామని రజత్ కుమార్ మిశ్రా చెప్పారని అన్నారు.ఓడల ద్వారా 40 వేల మెట్రిక్ టన్నులు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు కూడా జారీ చేసిందని మంత్రి అన్నారు. ఈ కేటాయించిన యూరియా త్వరలోనే రాష్ట్రానికి చేరుకుంటుందని, దీంతో తెలంగాణ రైతుల యూరియా కష్టాలు తగ్గుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. దీంతో, సెప్టెంబర్ మొదటి 15 రోజులలోనే 1,04,000 మెట్రిక్ టన్నుల యూరియాను రాష్ట్రానికి సరఫరా చేసినట్లు- అవుతుందని మంత్రి వివరించారు. మిగతా మొత్తం కూడా పంపించడానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని మంత్రిగారు అన్నారు.

# అక్రిడేషన్ కార్డులపై విధివిధాలు రూపొందించాలి

(మొదటి పేజీ తరువాయి)
వెల్లడించారు.ఇందుకు సంబంధించి ఉమ్మడి రాష్ట్రంలో 2008లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం జి.ఓ. జారీచేసిందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఆ ఊసే ఎత్తలేదని విమర్శించారు. అలాగే, జర్నలిస్టుల జీత భత్యాలకు సంబంధించి త్రైపాక్షిక కమిటీ-ని కూడా పునరుద్ధరిస్తున్నట్లు- తెలిపారు. జర్నలిస్టుల హెల్త్ పాలసీపై సమగ్రంగా చర్చించామని, ఇన్సూరెన్స్ పాలసీలో ఏది జర్నలిస్టులకు ప్రయోజనకరంగా ఉంటుందో అనే అంశంపై ఆరోగ్యశ్రీ విభాగంతో కలిసి లోతైన అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. అక్రిడిటేషన్ పాలసీపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. జర్నలిస్టుల నుంచి దరఖాస్తులను స్వీకరించేందుకు ప్రత్యేక వెబ్ సైట్ ను తక్షణమే రూపొందించాలని అధికారులకు సూచించారు. జర్నలిస్టులకు అవార్డులను పునరుద్ధరించాలని ప్రెస్ అకాడెమీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి పట్ల మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో ఆరోగ్యశ్రీ సి.ఇ.ఓ. ఉదయ్ కుమార్, కార్మిక శాఖ అడిషనల్ కమిషనర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్‌మెంటులో ఇంత నిర్లక్ష్యమా?

## - ప్రభుత్వ తీరుపై మండిపడ్డ ఎంపి ఈటెల



**తొలి అక్షరం/హుజూరాబాద్,సెప్టెంబరు15:** తెలంగాణలోని ఇంజినీరింగ్ కళాశాలలకు గత ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించలేదని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వమే ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లిస్తోందని అన్నారు. హుజూరాబాద్ పట్టణంలోని మధువని గార్డెన్‌లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. తెలంగాణలో రూ.9 వేల కోట్ల రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నట్లు చెప్పారు. విదేశాలకు వెళ్లే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం వల్ల చాలా నష్టం జరుగుతోందని ఆరోపించారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో బీసీ విద్యార్థులకు వందశాతం రీయింబర్స్‌మెంట్ ఇస్తామని హామీ ఇచ్చి.. పాత విధానంలోనూ రీయింబర్స్‌మెంట్ చేయలేదని విమర్శించారు. ప్రభుత్వాలు మారినప్పుడు పాత బకాయిలు కూడా చెల్లించాల్సిందేనని అన్నారు. తన రాజకీయ జీవితంలో ఇంత బాధ్యత లేని ప్రభుత్వాన్ని చూడలేదు. సమస్యలు పరిష్కరించకపోతే.. ప్రజాగ్రహానికి గురికాక తప్పదు. రాష్ట్రానికి కావాల్సిన యూరియాను ఒక సంవత్సరం ముందు నిల్వ చేసుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదే. ముందస్తు ప్రణాళిక లేకపోవడం వల్లే రాష్ట్రంలో యూరియా కొరత తలెత్తింది. కేంద్ర ప్రభుత్వంపై నెపం నెట్టకుండా ఎరువులు వచ్చే మార్గంపై దృష్టి పెట్టాలని ఈటల సూచించారు.

# ఫీజురియంబర్స్‌మెంట్లో కమిషన్ల కక్కుర్తి: కవిత

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబరు15 :** ఆడబిడ్డల చదువులను కాంగ్రెస్ కమీషన్ల సర్కారు కాలరాస్తోందని ఎంఎల్ సి కవిత మండిపడ్డారు. ఉద్దేశపూర్వకంగా ఫీ రీయింబర్స్ మెంట్ బకాయిలను తెలంగాణ ప్రభుత్వం ఎగవేస్తుందని దుయ్యబట్టారు. సోమవారం ఆమె ట్వీట్ చేశారు. 20 శాతం కమీషన్లు ఇస్తేనే రీయింబర్స్ మెంట్ బకాయిలు ఇస్తామని ప్రభుత్వంలోని కొందరు డిమాం డ్ చేస్తున్నారని... దీంతో కాలేజీల యాజమాన్యాలు ఆవేదన చెందుతున్నాయని ఆరోపణలు చేశారు. కమీషన్ల కోసమే బకాయిలు ఏళ్లకేళ్లుగా పెండింగ్ లో పెట్టారని, ఇప్పటికే కాలేజీలు నడపలేక యాజమాన్యాలు ఆర్థికంగా చితికిపో యాయని వివరించారు. కాలేజీలు మూతపడితే చదువుకు ఆడబిడ్డలు దూరం కానున్నారని ఆవేదని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ రాజ్యం తెస్తామని గప్పాలు కొట్టి ఆడబిడ్డలను చదువులకు దూరం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

# రైతుల భూములు పోకుండా అడ్డుకుంటాం

## ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్పుపై హరీష్ రావు

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబరు15 :** కాంగ్రెస్ ప్రభుత్వం రీజినల్ రింగ్‌రోడ్డు కోసం అలైన్‌మెంట్‌ను ఇష్టారీతిన మారుస్తోందని, రైతులు తమ భూములు కోల్పోకుండా నిలదీస్తామని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సంగారెడ్డి జిల్లా కొండాపూర్ రైతులు హరీశ్‌రావును కలిశారు. ఆర్‌ఆర్‌ఆర్ అలైన్‌మెంట్ మార్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. అలైన్‌మెంట్ మార్చి పేద రైతుల పొట్ట కొట్టడం దుర్మార్గమన్నారు. కాంగ్రెస్ అనాలోచిత చర్యల వల్ల రైతులు భూములు కోల్పోయే పరిస్థితి ఉందన్నారు. సీఎం సొంత భూములకు మేలు కలిగేలా అలైన్‌మెంట్ మార్చడం దుర్మార్గం. రైతుల ఆవేదన సీఎం రేవంత్‌రెడ్డికి అర్థం కావడం లేదా? అలైన్‌మెంట్ మార్పుతో కేంద్రం ఆర్‌ఆర్‌ఆర్‌ను తిరస్కరించే పరిస్థితి ఉంది. సమస్యను పరిష్కరించే వరకు భారత రాష్ట్ర సమితి పోరాటం చేస్తుందని హరీశ్‌రావు తెలిపారు.

## షాద్ నగర్ కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో

# హిందీ దినోత్సవ వేడుకలు






తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 15: షాద్ నగర్ పట్టణంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాల ఆవరణలో హిందీ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఇందులో భాగంగా పాఠశాల విద్యార్థుల విద్యార్థులు హిందీ వాసుల సంబంధించిన ఉపన్యాసాలను మరియు నాటికలను ఎంతో చక్కగా ప్రదర్శించారు. హిందీ భాష వివిధ భాషల ప్రజలకు ఒక వంతెన మాదిరిగా ఉంటుందని స్వేచ్ఛగా వారు తమ యొక్క భావాలను తమ మాతృభాష రానివారికి వ్యక్తపరిచే విధంగా ఉంటుందని హిందీ భాషను అందరు చదవడం మాట్లాడడం నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపల్ రఫత్ సుల్తానా మాట్లాడుతూ హిందీ ప్రాముఖ్యతను చక్కగా వివరించారు ప్రిన్సిపల్ మాట్లాడుతూ హిందీ భాషా దినోత్సవం ను ప్రతి సంవత్సరం సెప్టెంబరు 14న జరుపుకుంటారు. భారత జాతీయోద్యమంలో అఖిల భారతాన్ని జాగృతం చేసి, ఏకతాటిపై నడిపేందుకు హిందీ భాష ఆనాడు దోహద పడినందున గాంధీజీ స్ఫూర్తితో 1949 సెప్టెంబరు 14న రాజ్యాంగంలోని 351 వ అధికరణం 8వ షెడ్యూల్‌లో హిందీని కేంద్ర ప్రభుత్వ అధికార భాషగా గుర్తిస్తూ పొందుపరిచారు. అప్పటి నుంచి ప్రతి ఏటా ఈ రోజున హిందీ భాషా దినోత్సవమును జరుపుకుంటారు అని తెలిపారు. హిందీ దినోత్సవం పురస్కరించుకుని పాఠశాల హిందీ ఉపాధ్యాయురాలను సన్మానించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు మొక్కను అందజేసి ఘనంగా స్వాగతం పలికిన ఎమ్మెల్సీ శంకర్ నాయక్



తొలి అక్షరం/మిర్యాలగూడ,సెప్టెంబర్ 15: మహాత్మా గాంధీ యూనివర్సిటీలో 4వ స్నాతకోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనడానికి వచ్చిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు మొక్కను అందజేసి ఘనంగా స్వాగతం పలికిన ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అనంతరం యూనివర్సిటీలోని ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గవర్నర్ తో కలిసి పలు కార్యక్రమాలలో నలగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి శాసనమండలి సభ్యులు అద్దంకి దయాకర్ మిర్యాలగూడ సభ్యులు లక్ష్మారెడ్డి . నల్లగొండ జిల్లా శరత్ చంద్ర పవార్. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ పాల్గొన్నారు

## జాతీయ మానవ హక్కుల సంఘం ఆత్మకూరు(ఎం)మండల చైర్మన్ గా నియమాకమైన నోముల రవిందర్ రెడ్డి



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 15:యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపూరం గ్రామానికి చెందిన నోముల రవిందర్ రెడ్డినీ జాతీయ మానవ హక్కుల సంఘం ఆత్మకూరు(ఎం) మండల చైర్మన్ గా నియమిస్తూ జాతీయ మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు యేల్లంల శ్రీధర్ రెడ్డి ఆత్మకూరు (ఎం)మండల కేంద్రంలో సోమవారం రోజున నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా నోముల రవిందర్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు ఈ బాధ్యతలు అప్పగించిన జాతీయ అధ్యక్షులు ఎండి యాసీన్ కి,రాష్ట్ర అధ్యక్షులు బద్దిపడిగా శ్రీనివాస్ రెడ్డికి,జిల్లా అధ్యక్షులు యెల్లంల శ్రీధర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.భారత దేశంలో మానవ హక్కులను పరిరక్షించడానికి ఏర్పాటైన సంఘమే మానవ హక్కుల సంఘం అని అన్నారు . ప్రజలకు సంపూర్ణ రక్షణ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాలని కోరారు.మండలంలో మానవ హక్కుల సంఘం బలోపేతానికి నా వంతు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ చైర్మన్ మన్నె పద్మారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజు, రామన్నపేట మండల చైర్మన్ దాసరి బుచ్చిరెడ్డి,జిల్లా నాయకులు పల్లా జితేందర్ రెడ్డి, దేవిరెడ్డి సత్తిరెడ్డి,గుర్రం మల్లేష్, నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు.ం

## కెనాల్ పనులను పునః ప్రారంబించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య






తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 15:యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కందిగడ్డ తండా గ్రామంలో కొన్ని ఏళ్ళుగా భూ సమస్యతో నిలిచిన పోయిన కెనాల్ పనులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య భూ సమస్యకు పరిష్కారం చేసి పనులను ప్రారంభించారు.ఈ కెనాల్ పనులు పూర్తి అయితే అశ్వరవుపేట రిజర్వాయర్ నుండి వచ్చే నీరు వల్ల మందనపల్లి,సాయి గూడెం కంది గడ్డ తండా,టంగుటూరు, శారాజిపేట,కొల్లూరు గ్రామాల చెరువులు నిండుతాయి.బిక్కేరు వాగులో సాయిగూడెం చెక్ డ్యామ్ వద్ద కలిసిపోతుంది. దాదాపు వేల హెక్టార్ల భూములకు సాగునీరు అందుతుంది.ఈ అశ్వరావుపేట,నవాబ్ పేట రిజర్వాయర్ల నుండి వచ్చే సాగునీటి కాలువలు ఆలేరు నియోజకవర్గంలో ఆగిపోయిన కాల్వను ఇప్పటికే ప్రారంభించారు. మందనపల్లి చేరువు నిండితే చుట్టూ ఉన్న గ్రామాల రైతుల పంట పొలాలకూ సాగు నిరంధుతుందని ఈ మేరకు కెనాల్ పనులను ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి,ఆలేరు కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు ఎంఏ ఎజాస్, ఎండీ బాబా,ఆలేరు నియోజకవర్గ స్థాయి కాంగ్రెసు పార్టీ నాయకులు, మహిళా కాంగ్రెసు నాయకులు, కార్యకర్తలు, ఆయాగ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## 6000పెన్షన్ వెంటనే అమలు చేయాలీ



తొలి అక్షరం/మిర్యాలగూడ/ సెప్టెంబర్ 15: వేములపల్లి మండల కేంద్రంలో తాసిల్దార్ ఆఫీస్ ముందు ధర్నా వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వృద్ధులకు వికలాంగులకు.వితంతువులకు పెన్షన్ పెంచాలని డిమాండ్ చేస్తూ తశీల్దర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారుఈ కార్యక్రమని ఉద్దేశివి ఎస్ పి ఎస్ జిల్లా నాయకులు పాల్వాయి సుధాకర్ పుట్టల నాగేష్ లు మాట్లాడుతు, గత ఎన్నికల సమయంలో మ్యానిఫెస్టోలో వికలాంగులకు 6000/- వృద్ధులకు వితంతువులకు 4000/- రూపాయలు ఇస్తామని ఇపటివరకు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పెంచాలనీ డిమాండ్ చేశారు, లేని పక్షంలో పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఉద్యమం ఉదృతం చేస్తామని హెచ్చరించారు.అనంతరం తసిల్దార్ హేమలత కు వినతి పత్రం అందించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పుట్టల సందీప్, విహెచ్ పీస్ నాయకులు వెంకన్న, దాసోజు వైకుంఠ చారి, సుజాత, వెంకటమ్మ, మండల నాయకులు మొండి కత్తి వీరస్వామి , అవి రెండ్ల నరసయ్య, తదితరులు పాల్గొన్నారు

## న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ విద్యార్థుల ప్రతిభ







తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 15: రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ విద్యార్థులు స్టేట్ లెవెల్ ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ 2025 ఛాంపియన్షిప్ షాద్నగర్ లో జరిగిన పోటీలలో నంది అవార్డు గ్రహీత అహ్మద్ ఖాన్ (బ్రూస్లీ )మాస్టర్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి ఛాంపియన్షిప్ మరియు మెడల్స్ సాధించారు. మొదటి స్థానంలో గోల్డ్ మెడల్ గెలిచిన విద్యార్థులు చైతన్,రాహుల్,అజ్మ,ప్రేమ్ కుమార్, రక్షిత్,నిత్విక్,జునైనా, సాత్విక్,పురా?న్,సాత్విక్, శశాంత్, చరణ్ తేజ, రెండో స్థానంలో దీక్షిత, గీతిక, అప్సర కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా మాస్టర్లకు విద్యార్థిని, విద్యార్థులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రాండ్ మాస్టర్ కనకం యాదవ్, బాలరాజ్ మాస్టర్, నరేందర్ మాస్టర్, నంది అవార్డు గ్రహీత అహ్మద్ ఖాన్ మాస్టర్( బ్రూస్ లీ) విద్యార్థినీ,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అడ్లూరు చెరువు మత్తడి దగ్గర నీళ్లు లీకేజీ అవుతున్నందున జెసిబీతో మరమ్మతులు



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 15:అశ్వరాయపల్లి ప్రాజెక్ట్ నుండి శారాజిపేట గ్రామం అడ్లూరి చెరువులోకి వస్తున్న నీళ్లు మత్తడి దగ్గర లీకేజీ అవుతూ చెరువులో నుండి నీళ్లు బయటికి వెళుతున్నందున నీళ్లు లీకేజీ కాకుండా తాత్కాలికంగా జెసిబి సహాయంతో మరమ్మతులు చేయించిన శారాజీపేట గ్రామ శాఖ అధ్యక్షులు కంతి నాగరాజు, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పెండ్యాల నాగరాజు,ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిలుకు కిష్టయ్య, మాజీ ఉపసర్పంచ్ పుట్టల కిష్టయ్య, కోశాధికారి దూడల అనిల్, సీనియర్ నాయకులు గోనెల వెంకటేష్, దూడల వేణు, యూత్ సీనియర్ నాయకులు మొరిగాడి ఉదయ్ గౌడ్,సంపత్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్పిటల్స్‌ను అభివృద్ధి చేయాలి.. సీజనల్ వ్యాధులను నివారించాలి

● పివైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్

తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 15:ప్రగతిశీల యువజన సంఘం (పి.వై.ఎల్) యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు మారుజొడు సిద్దేశ్వర్ అధ్యక్షతన ఆలేరు పట్టణ కేంద్రంలోని న్యూడెమోక్రసీ కార్యాలయంలో జరిగింది.ఈ సమావేశంలో పివైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ పాల్గొని మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ ప్రారంభమైందని, సీజనల్ వ్యాధులు ప్రబలి గ్రామాలు దళిత వాడల ప్రజలు తీవ్ర విష జ్వరాలు, డెంగ్యూ, మలేరియా ,రోగాలతో పేద ప్రజలు గోస పడుతున్నారనీ అన్నారు.ప్రభుత్వ వైద్యశాలలో మౌలిక సదుపాయాలు లేవని ఖాళీగా ఉన్న డాక్టర్స్ సిబ్బంది పోస్టులు భర్తీ చేయడం లేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. టెండర్ల ప్రభుత్వ ఆస్పత్రులలో కనీస సౌకర్యం లేకపోవడంతో ప్రైవేటు వైద్యాన్ని ఆశ్రయిస్తే విచ్చలవిడిగా ఫీజుల దోపిడీ కొనసాగుతుందని తెలిపారు. ప్రభుత్వ హాస్పిటల్స్ లో రోగులకు అన్ని రకాల వైద్య సదుపాయాలు కల్పించాలని గుండె బ్రెయిన్ లివర్ కిడ్నీ లంగ్స్ లాంటి తదితర జబ్బులకు వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్పిటల్స్ లో సరైన వైద్యం అందకా సాధారణ ప్రజలు సైతం ప్రైవేటు వైద్యాన్ని ఆశ్రయిస్తే విచ్చలవిడిగా డబ్బులు దండుకుంటున్నారని, స్కానింగ్ సెంటర్లు, డయాగ్నొస్టిక్ సెంటర్స్ విచ్చలవిడి దోపిడీకి పాల్పడుతున్నాయని, వీటిని నియంత్రించాలని ఆయన డిమాండ్ చేశారు. వర్షాకాలం రావడంతో విష సర్పాలు సంచరిస్తాయని, పాము కాటుకు, కుక్క కాటుకు గురైన వారికి తక్షణమే వైద్య సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, జిల్లా వైద్యశాలలో ఖాళీగా ఉన్న డాక్టర్స్, నర్సు, తదితర సిబ్బంది పోస్టులు భర్తీ చేయాలని,ఆలేరు నియోజకవర్గ కేంద్రంలోని 100 పడకల హాస్పిటల్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 25 ,26న పి వై ఎల్ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులు సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో లాల్ బంగ్లాలో జరుగుతున్నాయి.ఈ శిక్షణ తరగతులను యువతి, యువకులు జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో పి.వై.ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాదుల శ్రీకాంత్ జిల్లా ఉపాధ్యక్షులు ఎలగందుల సిద్ధులు, చెకిలం వెంకటేష్, జిల్లా సహాయ కార్యదర్శి వడ్లకొండ నాగరాజు, చిరబోయిన బాలకృష్ణ, జిల్లా నాయకులు కుండే బీరయ్య, దడిగే కృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.




## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి





తొలి అక్షరం/పాపన్నపేట సెప్టెంబర్ 15: విద్యుత్ షాక్ గురై ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని యూసుఫ్ పేట గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం... గ్రామానికి చెందిన మిన్ పూర్ శేఖర్ (30) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. సోమవారం పొలం పనుల్లో భాగంగా పొలం వద్దకు వెళ్లాడు. పొలం పనులు చేస్తుండగా పొలం గట్టుపై ఉన్న కరెంట్ వైర్ తగిలి విద్యుత్ షాక్ కు గురయ్యాడు. అటుగా వెళ్లిన వారు గమనించి కుటుంబీకులకు సమాచారం అందించారు. కుటుంబీకులు అక్కడికి చేరుకొని కొన ఊపిరితో ఉన్న అతన్ని చికిత్స నిమిత్తం మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించగా అక్కడ వైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెందాడని చెప్పారు.మృతుడి భార్య యశోద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## అఖిల భారత మహిళా కాంగ్రెసు 41వ వ్యవస్థాపక దినోత్సవం

### - మహిళా కాంగ్రెసు నాయకులను సన్మానించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 15:అఖిల భారత మహిళా కాంగ్రెస్ 41వ వ్యవస్థపాక దినోత్సవం సందర్బంగా సోమవారం రోజు ఆలేరులో మహిళా కాంగ్రెస్ నాయకులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య.ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, ఆలేరు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలేరులో మహిళ కాంగ్రెసు 41వ వ్యవస్థాపక దినోత్సవం



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 15: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో సోమవారం రోజున 41వ మహిళ కాంగ్రెస్ వ్యవస్థాపక(ఫౌండేషన్)దినోత్సవం సందర్భంగా ఆలేరు ఏరియా హాస్పిటల్లో బ్రెడ్స్, ఫ్రూట్స్,బెడ్ షీట్స్ రోగులకు అందిఇవ్వటం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ స్థాయి మహిళ కాంగ్రెసు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వసతి గృహాల్లో మెరుగైన సేవలు

### - సుధాకర్‌జిహెచ్ డబ్ల్యు ఓ రామన్నపేట బాలుల వసతి గృహం



తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 15:వసతి గృహంలో ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలను కల్పించిందని విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని స్థానిక హాస్టల్ వెల్ఫేర్ అధికారి సుధాకర్ సూచించారు. స్థానిక ఎస్సీ బాలుర వసతి గృహంలో తల్లిదండ్రులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు సౌకర్యాలు తదితర విషయాలను విద్యార్థులతోపాటు తల్లిదండ్రులకు వివరించారు. హాస్టల్లోని మెనూ వివరాలను, పౌష్టిక ఆహారం యొక్క వివరాలను వసతి గృహ సంక్షేమ అధికారి వివరించారు. ఈనాడు ఉన్నత స్థానంలో ఉన్న అనేకమంది ప్రభుత్వ వసతి గృహంలోనే ఉండి చదువుకున్నారని వారు తెలిపారు. వసతి గృహంలో ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు తరచూ విద్యార్థులు యొక్క వివరాలను తెలుసుకుంటూ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు మల్లేశం, స్వామి, జమ్మయ్య, సైదులు, కృష్ణ, చారి తదితరులు పాల్గొన్నారు.

## బొక్క శ్రీకాంత్ రెడ్డి కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేసి కేహెచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరిదీప్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా:** ఆత్మకూరు(ఎం) మండలం మోదుగుంట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యూత్ గ్రామ శాఖ అధ్యక్షులు బొక్క శ్రీకాంత్ రెడ్డి అనారోగ్య కారణంగా మరణించారు. వారి కుటుంబానికి కే హెచ్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సహాయంతో 10,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి తల్లి బొక్క అంజమ్మకి అందజేశారు. ఈ కార్యక్రమంలో మోదుగుంట గ్రామ శాఖ అధ్యక్షులు సోలిపురం తిరుమల్ రెడ్డి, మండల సెక్రెటరీ జనరల్ మామిడి శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు సోలిపురం ఎల్లారెడ్డి ,మామిడి అంజిరెడ్డి, సోలిపురం దేవేందర్ రెడ్డి, కావటి మహేష్, మామిడి చెన్నారెడ్డి, నిమ్మల సతీష్, మల్లెపూల మల్లయ్య, ఏనుగు అంజిరెడ్డి, బెజ్జరబోయిన సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కనకదుర్గ మాత కమిటీ ఎన్నిక ఏకగ్రీవం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 15:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో సోమవారం రోజున మెయిన్ రోడ్ శ్రీ కనకదుర్గ మాత కమిటీ అధ్యక్షునిగా బొంకూరి మల్లన్న, కోశాధికారిగా మడిపల్లి రమేష్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో సుధాకర్,నర్సింలు, సాయిలు, రవి, వెంకన్న, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహించాలి



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 15:** భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్రానికి స్వాతంత్ర్యం రాకుండా అడ్డుకున్నటువంటి నిజాం నవాబ్ రజాకార్ల హింసను ప్రేరేపించి ఎంతోమంది యువకులను ఉరితీసి మహిళలను అత్యాచారాలు చేసి భయం భ్రాంతులకు గురి చేసి తెలంగాణ రాష్ట్రానికి స్వాతంత్ర్యం రాకుండా అడ్డుకున్నటువంటి నిజాం నవాబ్ మెడలు వంచి తెలంగాణకు స్వాతంత్రం తీసుకొచ్చినటువంటి సర్దార్ వల్లభాయ్ పటేల్ పోరాటపటిమను బిజెపి నాయకులు పల్లపు దుర్గయ్య ఈ సందర్భంగా కొనియాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు

## నూతన బ్యాంకును ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 15:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో పోచంపల్లి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ 15వ శాఖను భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సోమవారం రోజున ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో నూతన బ్యాంకును పట్టణ మరియు జిల్లా ప్రాంత వాసులు ఆదరించి బ్యాంకు సేవలను సద్వినియం చేసుకోవాలని మరియు ఖాతాదారులకు మంచి సేవలను అందించాలని బ్యాంకు సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాల చైర్మన్ అవేజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,బ్యాంకు చైర్మన్ తడక రమేష్ మరియు సీఈవో బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విహెచ్పీఎస్ చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి సిపిహెచ్పీఎస్ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయ ముట్టడి

**పెన్షన్లు పెంచే వరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేస్తూనే ఉంటాం**

**ఎమర్పియస్,వి ఎచ్ పి యస్,ఎంఎస్పీ జిల్లా ఇంచార్జ్ బిర్రు మహేందర్ మాదిగ**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 15:**పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సోమవారం రోజు వికలాంగులతో పోరాట సమితి చేయూత పింఛన్ దారుల హక్కుల పోరాట సమితి ఎమ్మార్పీఎస్ - ఎంస్పీ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం తహసీల్దార్ కార్యాలయం ముట్టడి నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మార్పియస్ వి ఎచ్ పి యస్ ఎంఎస్పీ జిల్లా ఇంచార్జ్ బిర్రు మహేందర్ మాదిగ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వికలాంగులకు 6000 పెన్షన్,చేయూత పెన్షన్ దారులకు 4000 పెన్షన్ పెంచే వరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేస్తూనే ఉంటామని హెచ్చరించారు.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యి ఇరవై నెలలు గడుస్తున్నా కూడా పెన్షన్ల మీద ఒక్క మాట కూడా మాట్లాడకుండా 45 లక్షల మంది పెన్షన్ దారులను మరియు కొత్తగా పెన్షన్ అప్లై చేసుకున్న పది లక్షల మందిని రేవంత్ రెడ్డి మోసం చేశారని మోసం చేసిన ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి పదవికి రేవంత్ రెడ్డి అర్హుడు కాదని ఆయన హామీలు ఎన్నికల ముందు ఒక మాట ఎన్నిక అయిన తర్వాత ఒక మాటగా అబద్ధాల ముఖ్యమంత్రిగా చరిత్రలో రేవంత్ రెడ్డి నిలిచిపోతారని అన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఇచ్చిన కార్యచరణలో భాగంగా సోమవారం రోజు తహసీల్దార్ కార్యాలయం ముట్టడి వికలాంగులు మరియు చేయూత పెన్షన్ తీసుకునే పెన్షన్ దారులతో ముట్టడించామని ఈ పోరాటం ఇంతటితో ఆగిపోదని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకునే వరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పైన పోరాటం కొనసాగుతూనే ఉంటుందని తెలిపారు. వేలాదిమంది పెన్షన్దారులు రోడ్లపైకి వచ్చి పోరాటం చేస్తున్న కూడా రేవంత్ రెడ్డి నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆయన వైఖరి మార్చుకొని మానవత కోణంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు.లేనిపక్షంలో ఈనెల 20వ తారీఖున గ్రామ గ్రామాన నిరసన వ్యక్తం చేసి ప్రభుత్వాన్ని స్తంభింప చేస్తామని హెచ్చరించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో స్థానిక అధికారిని కలసి పెన్షన్లు పెంచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందజేశారు. ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ , వి హెచ్ పి యస్ మండల అధ్యక్షులు జాలపు సిద్దారెడ్డి,మండల నాయకులు కందుల నర్సింగ్ రావ్ మాదిగ, బీబీనగర్ లక్ష్మణ్ మాదిగ,సుంచు దేవయ్య,గ్యార నరేష్ మాదిగ, లక్ష్మమ్మ, ఎల్లా రెడ్డి, పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి: సంగిశెట్టి క్రిస్టఫర్




**తొలి అక్షరం/భువనగిరి సెప్టెంబర్ 15 :**తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారులను గుర్తించి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారులు ఇప్పటికే అనేకమంది నేలకొరిగారని మరికొంతమంది ఆర్థికంగా చితికిపోయారని ప్రభుత్వం వెంటనే జార?ండ్ రాష్ట్రంలో అమలు చేసినట్లుగానే మన రాష్ట్రంలో అమలు చేయాలని అన్నారు. 250 గజాల ఇంటి స్థలంతో పాటు నాలుగు గదుల ఇల్లు నిర్మించి ఇవ్వాలని అలాగే 30 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు హెల్త్ కార్డు బస్ పాస్ ట్రైన్ పాస్ మిగతా రాయితీలు కల్పించాలని అన్నారు ఈ సమావేశంలో కో కన్వీనర్ ఎర్ర జాన్సన్. మండల అధ్యక్షులు కొండాపురం శ్రీను వి పెంటయ్య. కే వెంకటయ్య. మల్లికార్జున్ రాజు యాదగిరి తదితరులు పాల్గొన్నారు

## సమాజ నిర్మాతలు గురువులే: ఎంపీడీవో ఆవుల రాములు

**రామన్నపేటలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు**




**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 15:**సమాజ నిర్మాతలు గురువులే అని విద్యారులకు మంచి విద్య, నడవడిక నేర్పినపుడే వారు ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని తద్వారా సమాజం మంచి మార్గంలో పయనిస్తుందని అందుకు గురువు నుంచి లభించే విద్య, మార్గదర్శనం ఎంతో అవసరమని గురువులేని విద్య గుడ్డిదని, రేపటి రోజు విద్యారి ఎలా తయారవ్వాలో అది గురువు అందించే విద్య ద్వారానే సాధ్యం అని రామన్నపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆవుల రాములు అన్నారు. సోమవారం రామన్నపేట ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల విద్యాధికారి గవ్వ జ్యోతి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలాలంకరణ, జ్యోతి ప్రకాశనం చేసిన అనంతరం . మాట్లాడారు. తదుపరి సింగిల్ విండో చైర్మెన్ నంద్యాల బిక్షం రెడ్డి మాట్లాటుతూ గురువులు లేకుండా సరైన విద్యను పొందలేమని గురువే రేపటి సమాజ నిర్మాతలని అన్నారు. అనంతరం పురస్కార గ్రహీతలను మెమొంటో, ప్రశంసాపత్రం.శాలువాలతో ఘనంగా సత్కరించారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, స్వామి, శేఖర్, శేషాచారి, జిహెచ్ఎం లు విజయమాధవి, హనుమంతరావు, భవాని, వివిధ సంఘాల బాధ్యులు లింగాచారి, బాసరాజు యాదగిరి, పాల్వంచ హరికిషన్, వెంకట్ రెడ్డి,భిక్షమయ్య, బొడ్డుపల్లి రాములు రహీం, అనిల్ కుమార్, ఉపాధ్యాయ పురస్కార గ్రహీతలు, విజయకుమార్, పిచ్చిరెడ్డి, మంగమ్మ, జ్యోతి, భూపాల్, రేణుక, శ్రీనివాస్ రెడ్డి, వరలక్ష్మి, శ్రీలత, రాంమోహన్, శివపార్వతి, భద్రయ్య, శేఖరయ్య వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో కురుమ సంఘము నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 15:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో కురుమ సంఘము నూతన కమిటీని జిల్లా నాయకులు కోరే బిక్షపతి మరియు జెట్ట యాదగిరిల సమక్షంలో ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా కోరే లక్ష్మణ్,ఉపాధ్యక్షుడిగా కోరే బీరప్ప, ప్రధానకార్యదర్శి మజ్జిగ అశోక్, కోశాది కారిగా మజ్జిగ రవీందర్, కార్యదర్శిగా మజ్జిగ శ్రీశైలం, కార్యవర్గ సభ్యులుగా కోరే శ్రీశైలం,మజ్జిగ రామ నర్సయ్య, కషేరబోయిన మల్లేశం,మజ్జిగ ఎలందర్, కోరే అశోక్ లను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమములో గౌరవ అధ్యక్షులు మజ్జిగ రాంబాబు, మాజీ అధ్యక్షులు కోరే బీరయ్య, కోరే కనకయ్య మరియు కురుమ సంఘము కుల సభ్యులు యువజన మండలి సభ్యులు పాల్గొనడం జరిగింది.ఎన్నికైన అధ్యక్ష ఉపాధ్యక్షులను నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం శాలువా కప్పి సన్మానించారు.

## ఆలేరు మున్సిపాలిటీలోని కాటమయ్యనగర్లో సిసి రోడ్లు మురుగు కాలువల సమస్యను పరిష్కరించాలి

**సిపిఎం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్న**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 15:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలోని కాటమయ్య నగర్లో సీసీ రోడ్లు మురుగు కాలువ నిర్మాణం వీధి దీపాల సమస్యలను పరిష్కరించాలని సోమవారం రోజు సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్ పట్టణ నాయకులు మోరిగాడి రమేష్ మాట్లాడుతూ కాటమయ్య నగర్లో సిసి రోడ్లు మురుగు కాలువలు నిర్మాణం చేయకపోవడం వలన దశాబ్దాలుగా ఇల్లు నిర్మించుకొని ఉంటున్నప్పటికీ వర్షాకాలంలో ఇంటి నుండి బయటకు వచ్చి వీధిలో నడవలేని పరిస్థితులు నేడు ఉన్నాయని మున్సిపల్ పాలకవర్గం పన్నులు వసూలు చేయడంలో చూపిస్తున్న శ్రద్ధ ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో చూపించడం లేదని సమస్యలు పరిష్కరించడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు.వెంటనే కాటమయ్య నగర్ నుండి ఆలేరు పెద్దవాగు వరకు మురుగు కాలువ నిర్మాణం చేయాలని కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణము మురుగు కాలువ నిర్మాణం చేపట్టాలని కాటమయ్య నగర్ నుండి జాతీయ రహదారి దర్గా వరకు రోడ్డు వేసి వీధి లైట్ల స్తంభాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సిసి రోడ్లు మురుగు కాలువలు ఇతర సమస్యలపై గతంలో కాలనీవాసులు ఎమ్మెల్యేని కలిసి విన్నవించుకున్నప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి ప్రయోజనం లేదని వెంటనే ఈ ప్రాంతంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో మున్సిపల్ అధికారులు ఎమ్మెల్యే దృష్టికి సమస్యలు తీసుకెళ్లి వెంటనే సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ధర్నాలో పాల్గొన్న పలువురు "మేము ఇల్లు కట్టుకొని దాదాపుగా 30 సంవత్సరాలు గడిచినప్పటికీ మా వీధిలో సీసీ రోడ్డు రాలేదని మురుగు కాలువల నిర్మాణం చేపట్టాలని కమిషనర్ కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందించారు".కమిషనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ సోమవారం రోజు కాటమయ్య నగర్ వాసులు చెప్పిన సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు ఘనగాని మల్లేశం, ఐలి చంద్రకళ, మద్దెల కుమార్, ధడక గణేష్, మోరిగాడి అనిత, మైలారం కళ్యాణి, కుడుదుల భాగ్య, కటకం పుష్ప, అంగిరేకుల భాగ్య, రచ్చ వజ్రమ్మ, బేతి పద్మ, కడవేరు ఉమా, కడివీరు లక్ష్మి, మోరిగాడి దేవి,బేతి రఘురాములు, లక్కాకుల శ్రీను, రేగోటి నరేందర్, మురిగాడి అశోక్, మొరిగాడి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధార్థ, శివ సాయి ఐటిఐలలో జాబ్ మేళా

- **అనంతరం సర్టిఫికెట్లను ప్రధానం చేసిన కరస్పాండెంట్స్ కట్ట మోహన్ రెడ్డి మరియు వైశాఖ రెడ్డి**
- **పలువురు విద్యార్థులు మేథా కంపనీలో ఉద్యోగం సాధించారు**
- **అనంతరం వారికీ శుభాకాంక్షలు తెలిపిన యాజమాన్యం**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 15:**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని సిద్ధార్థ మరియు శివ సాయి ఐటిఐలలో 2023- 2025 బ్యాచ్కు చెందిన విద్యార్థులకు పాసైన సర్టిఫికెట్లను నేడు ప్రధానం చేయడం జరిగింది. మరియు అశోక్ లేలాండ్, స్లైడ్ ఆర్గానిక్, గచ్చి ఎలక్ట్రో, ఏ జి ఐ గ్లాస్ ప్యాక్ భువనగిరి కంపెనీలకుచెందిన వారితో సోమవారం రోజున ఉత్తీర్ణులైనటువంటి విద్యార్థులకు జాబ్ మేళాను నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కరస్పాండెంట్లు మాట్లాడుతూ 2011లో మా యొక్క ఐటిఐలను ప్రారంభించి ఆనాటి నుండి ఈనాటి వరకు ఎంతో మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపామని ప్రభుత్వ రంగ సంస్థలైన విద్యుత్ డిపార్ట్మెంట్ మరియు రైల్వే డిపార్ట్మెంట్లో చాలామంది విద్యార్థులు ఉద్యోగాలు పొందాలని అదేవిధంగా ప్రైవేట్ కంపెనీలకు చెందినటువంటి చాలా కంపెనీలు మా వద్ద జాబ్ మేళాను నిర్వహించిన సందర్భంలో వందల మంది విద్యార్థులు ఆ యొక్క జాబ్ మేళాలో పాల్గొని సెలెక్ట్ అయి ఉద్యోగాన్ని పొంది అటు తల్లిదండ్రులకు ఇటు కళాశాల యాజమాన్యానికి మంచి పేరు తీసుకొచ్చి జీవితంలో స్థిరపడ్డారని అదేవిధంగా నూతనంగా అడ్మిషన్ తీసుకుంటున్నటువంటి విద్యార్థులు వారి యొక్క తల్లిదండ్రులకు సూచనప్రాయంగా తెలియజేస్తూ మీ యొక్క పిల్లల్ని మంచి భవిష్యత్తు పొందాలంటే సిద్ధార్థ మరియు శివ సాయి ఐటిఐలలో అడ్మిషన్ తీసుకొని ఇక్కడ నేర్పించినటువంటి విద్యాబుద్ధులతో జీవితంలో స్థిరపడే విధంగా మేము తీర్చిదిద్దుతామని మా యొక్క ఎక్స్పీరియన్స్ మరియు మా వద్ద విద్యనాభ్యసించిన విద్యార్థులు జాబులు సంపాదించడమే నిదర్శనమని అన్నారు. ఎంతోమంది పేద విద్యార్థులకు కూడా సహాయపడుతూ వారికి సలహాలు సూచనలు చేస్తూ కంపెనీ యాజమాన్యాలతో మాట్లాడి వారికి ఉద్యోగ అవకాశాలు వచ్చే విధంగా కృషి చేశామని తెలియజేశారు. దయచేసి విద్యార్థులు కూడా గ్రామీణ ప్రాంతాల నుండి భువనగిరి పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి మా యొక్క ఐటిఐ లలో అడ్మిషన్ తీసుకొని శ్రద్ధగా వినయంగా కళాశాలకు వచ్చినట్లయితే వారి భవిష్యత్తును వారే తీర్చిదిద్దుకునే అవకాశం పొందుతారని వేరే చెడు అలవాట్లకు విద్యార్థులు గురికాకుండా తల్లిదండ్రుల సహకారం కూడా అవసరమని ఆ విధంగా విద్యార్థులు కళాశాలకు వచ్చి ఉత్తీర్ణత పొందే విధంగా పాటుపడాలని సూచనప్రాయంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు గంగారం నాగరాజు ,గోరంత భాస్కర్, తంబు సాయి ,వంశీ, అనిల్ కుమార్, అరుణ, ఎడ్ల ప్రదీప్, సుమారు 200 నుండి 300 వరకు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మానవ హక్కుల సంఘం యాదాద్రి జిల్లా వైస్-చైర్మన్, మండల చైర్మన్ లుగా మన్నె పద్మారెడ్డి, దాసరి బుచ్చిరెడ్డి నియామకం....





**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 15:** జాతీయ మానవ హక్కుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా వైస్-చైర్మన్ గా యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల పరిధిలోని మునిపంపుల గ్రామానికి చెందిన మన్నె పద్మారెడ్డిని, రామన్నపేట మండల చైర్మన్ దాసరి బుచ్చిరెడ్డి లను నియమిస్తూ జాతీయ మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు యెల్లంల శ్రీధర్ రెడ్డి నియామక పత్రాలను సోమవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా, ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో అందజేశారు. ఈ సందర్భంగా మన్నె పద్మారెడ్డి, దాసరి బుచ్చిరెడ్డి లు మాట్లాడుతూ, తమపై నమ్మకంతో తమకు ఈ బాధ్యతలు అప్పగించిన జాతీయ అధ్యక్షులు ఎండి యాసీన్ కు, రాష్ట్ర అధ్యక్షులు బద్దిపడిగ శ్రీనివాస్ రెడ్డికి, జిల్లా అధ్యక్షులు యెల్లంల శ్రీధర్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భారత దేశంలో మానవ హక్కులను పరిరక్షించడానికి ఏర్పాటైన సంఘమే మానవ హక్కుల సంఘం అని అన్నారు. ప్రజలకు సంపూర్ణ రక్షణ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాలని కోరారు. జిల్లాలో మానవ హక్కుల సంఘం బలోపేతానికి తమ వంతు కృషి చేస్తానని అన్నారు.

# ఈనెల 17న, మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం

## జిల్లేడుచౌదరి గూడ మండల అధ్యక్షులు ఎదిర రాజు ఆధ్వర్యంలో సేవా పక్షం





**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 15:** షాద్ నగర్ నియోజకవర్గం లోని జిల్లేడుచౌదరి గూడ మండల అధ్యక్షులు ఎదిర రాజు ఆధ్వర్యంలో సేవా పక్షం 2025 ఏర్పాటు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేపల్లి అశోక్ గౌడ్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 నుండి, అక్టోబర్ 02 వరకు, చేయాల్సిన సేవా కార్యక్రమాలు,75 యూనిట్లకు తగ్గకుండా, రక్తదాన శిబిరాలు, నిర్వహించాలి, ఆత్మనిర్బర భారత్, వికసిత్ భారత్ అంశాలపై, చిత్రలేఖనం, మరియు శక్తికేంద్రం, మండల కేంద్రాలలో, స్వచ్ఛభారత్ కార్యక్రమాలు నిర్వహించు కోవాలి,అదే విదంగా, బూతు, మండల స్థాయిలో మొక్కలు నాటడం, మహాత్మా గాంధీజీకి నివాళులు, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రాలకు పుష్పాంజలి.జిల్లా స్థాయిలో దివ్యాంగులకు సన్మానం, దిన్ దయాల్ నివాళులు అర్పించి, మేధావులతో సమావేశం, దివ్యాంగులకు సన్మానం, ఉపకార వేతనాలు పంపిణీ, ఈ కార్యక్రమంలో, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కమ్మరి భూపాల చారి మరియు రాష్ట్ర చేనేత విభాగం కన్వీనర్ మచ్చ సుధాకర్ రావు, జిల్లా కౌన్సిల్ మెంబర్ బోయ కురుమయ్య, మండల ప్రధాన కార్యదర్శులు కొండ శ్రవణ్ కుమార్,గొల్ల రాజు మరియు మండల ఉపాధ్యక్షులు రవి యాదయ్య శ్రీను యాదయ్య మరియు భూత్ అధ్యక్షులు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# జ్ఞాపకశక్తి పెరగాలంటే పిల్లలు తరచుగా చెస్‌లో శిక్షణ పొందాలి

## తెలంగాణ ఓపెన్ మరియు చిల్డ్రన్ చెస్ పోటీలు.!

## చెస్ పోటీలలో పాల్గొన్న షాద్నగర్ చెస్ అకాడమీ క్రీడాకారులు.!



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 15:** జ్ఞాపకశక్తి పెరగాలంటే పిల్లలు తరచుగా చెస్ లో శిక్షణ పొందాలని సూచించారు నిర్వాహకులు శ్రీరామ్,చీఫ్ ఆర్బిటర్ చంద్రమౌళి,చైర్మన్ సుజ్జయ్,కోచ్ వానరసి జగన్...హైదరాబాద్ లోని సికింద్రాబాద్ లాలాపేట్ లోని కార్తీక గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగిన తెలంగాణ ఓపెన్ రాపిడ్ చెస్ టోర్నమెంట్-2025 ఘనంగా నిర్వహించారు.ఈ చదరంగం పోటీల విజేతలకు నిర్వాహకులు శ్రీరామ్,చీఫ్ ఆర్బిటర్ చంద్రమౌళి,చైర్మన్ సుజ్జయ్ లతో కలసి కోచ్ వానరసి జగన్ బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా చెస్ కోచ్ వానరసి జగన్ మాట్లాడుతూ...చెస్ పోటీల్లో బాలుర విభాగంలో గాను అండర్ 8,10,12,14 విభాగంలో శ్రీ రామచంద్ర,శ్రీ హర్షిత్,సాత్విక్,కార్తికేయ,సిద్ధార్థ లక్ష్మణ్, ఆయుష్,అరవ్ సాయి,వేదాంష్,అద్భుతమైన ప్రదర్శన కనభరచారన్నారు.అనంతరం గెలుపొందిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి,మెరిట్ సర్టిఫికెట్ లు,గోల్డ్ మెడల్స్ అందజేశారు.ఈ సందర్భంగా నిర్వహకులు,కోచ్ మాట్లాడుతూ,,,మెదడు చురుకుగా ఉండాలంటే చిన్నతనం నుండే ఇలాంటి గేమ్స్ లలో పాల్గొనాలని,ముఖ్యంగా చెస్ పోటీలలో శిక్షణ పొందటం ద్వారా జ్ఞాపకశక్తి పెరుగుతుందని తద్వారా పిల్లలు చురుకుగా తయారు అవుతారని సూచించారు.ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు శ్రీరామ్, చీఫ్ ఆర్బిటర్ చంద్రమౌళి,టోర్నమెంట్ చైర్మన్ సుజ్జయ్,శ్రీనివాస్ రావు, విదన్ రాజు,ఆర్బిటర్స్, చదరంగా క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల ముందు అభివృద్ధి ఎన్నికల తర్వాత కక్ష సాధింపు

## • బిఆర్ఎస్ నాయకులు కర్రె చంద్రశేఖర్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 15:**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు కర్రె చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఎన్నికల ప్రచారంలో మల్లాపురం గ్రామానికి వచ్చి మా అమ్మమ్మ ఊరు మల్లాపురం ఈ గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నాను అని ఓట్లు వేయించుకొని ఎన్నికలలో అధిక మెజార్టీ ఇచ్చింది ఈ గ్రామం రెండు సంవత్సరాలు గడుస్తున్న మల్లపురం గ్రామంపై కక్ష సాధింపుగా ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేయడం లేదు. దానికి నిదర్శనం మల్లాపురం బైపాస్ నుంచి గ్రామంలోకి వచ్చే లింక్ రోడ్డు నిదర్శనం అని మండిపడ్డారు. ఈ రోడ్డుపై రోజు ప్రయాణించే మల్లాపురం గ్రామ ప్రజాలు ఎక్కువగా తిరిగే రోడ్డు గ్రామం గురించి సమస్య ఉంది అని పరిష్కరించండి అని అడిగితే అడిగిన వారి పై అక్రమ కేసులు బెదిరింపులకు దిగుతున్నారు. ఇప్పటికైనా కక్ష సాధింపు చర్యలు మానుకొని మల్లపురం అభివృద్ధి పనులు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మోటే రమేష్, కర్రె శ్రీకాంత్, మోటే శేఖర్, కర్రె పుల్లోల మధు, కర్రె చింటూ, పల్లపు రాజ్ కుమార్, కర్రే లింగస్వామి,తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యం అందచేసిన బీర్ల ఫౌండేషన్ చైర్పరసన్ బీర్ల అనిత ఐలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 15:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలోని 10వార్డ్ ఎస్సీ కాలనీలో మహదేవ్ ఇటీవల అనారోగ్యంతో చనిపోవడం జరిగింది.ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే ఐలయ్య, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత చనిపోయిన ప్రతి కుటుంబానికి 50 కిలోల బియ్యం బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఆలేరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎంఏఎజాస్,ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ కంటేస్టెడ్ కౌన్సిలర్ మల్లెల శ్రీకాంత్ , ఎగ్గిడి శ్రీశైలం , మోర్తల మోహన్ రెడ్డి , బాల్దె రాములు , సుక్క రామస్వామి,సుక్క సుధాకర్,సుక్క పరశురామ్, కరుణాకర్,జెట్ట సిద్దులు,బండ శ్రీనివాస్ , దడిగే అనిల్ , పేరబోయిన కృష్ణ , జూకంటి సంపత్ , వెళ్ళ నవీన్ ,జల్లి నాగరాజు , మహ్మద్ జలీల్ , మహ్మద్ జావిద్,మొరిగాడి సాయి , గడ్డమీది సాయి , రేగు ఉపేందర్ , ఎమ్మె సాయిలు,7వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కాసుల భాస్కర్,గడ్డమీద సాయినాథ్, మొరిగాడి సాయిరాం, పాల్గొన్నారు.

# తాండ్ర వీరేందర్ రెడ్డి సేవలు చిరస్మరణీయం

## అఖిల్ అభినవ్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రయంలో అల్పాహారం సేవ కార్యక్రమాలు



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 15**న్యాయ రణరంగంలో పేదల గుండెల్లో ధైర్య జ్యోతి వెలిగించిన ప్రముఖ న్యాయవాది, షాద్‌నగర్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు కీర్తిశేషులు శ్రీ తాండ్ర వీరేంద్ర రెడ్డి జయంతి సందర్భంగా ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ అఖిల్ అభినవ్ ఆధ్వర్యంలో వారికి ఘన నివాళులు అర్పించారు.అనంతరం నవోదయ వృద్ధాశ్రమం లో పేదలకు అల్పాహారం వితరణ సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. శ్రీ తాండ్ర వీరేంద్ర రెడ్డి గారి జీవితాన్ని, సేవలను స్మరించడం ద్వారా సమాజంలో సమానత్వం, న్యాయ పరిరక్షణ, పేదల పట్ల బాధ్యత వంటి విలువలను ప్రతిష్ఠించడమే ఈ జయంతి ప్రధాన లక్ష్యంగా భావించి సేవా కార్యక్రమాలను చేపట్టామని అఖిల్, షాద్ నగర్ డాక్యుమెంటేషన్ రైటర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి. అభినవ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.


# అమరవీరుల స్థూపానికి భూమి పూజ

## తెలంగాణ అమరుల త్యాగాలకి గుర్తుగా

## షాద్ నగర్ చరిత్రలో నిలిచే త్యాగధనుల స్ఫూర్తి చిహ్నం

## నియోజకవర్గ ఉద్యమ సహచర నాయకులందరికీ ఇదే ఆహ్వానం

## షాద్ నగర్ తాలూకా జాయింట్ యాక్షన్ కమిటీ -టీజెఏసి



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 15:** షాద్ నగర్ లో సెప్టెంబర్ 17 వ తేదీన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ప్రాణత్యాగం చేసిన అమరవీరుల స్ఫూర్తిని సజీవంగా నిలిపే కృషిలో భాగంగా,షాద్ నగర్ తాలూకా జేఏసీ ఆధ్వర్యంలో అమరవీరుల స్థూప నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం స్థానిక ఇన్స్పెక్షన్ బంగ్లా దగ్గర లో ఉదయం 11 గంటలకు జరగనుంది.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం,షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ లు ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారని నిర్వాహకులు తెలిపారు. సెప్టెంబర్ 17వ తేదీ బుధవారం ఉదయం 11 గంటలకు ఈ భూమి పూజ జరగనుంది.తొలిదశ, మలిదశ తెలంగాణ ఉద్యమకారులు, కవులు,కళాకారులు, మేధావులు, విద్యావేత్తలు, యువకులు, మహిళా నాయకులు సహా అన్ని వర్గాల ప్రజలు తప్పక హాజరై, ఈ చారిత్రాత్మక ఘట్టానికి సాక్షులవ్వాలని, నిర్వహణ కమిటీ విజ్ఞప్తి చేసింది.వీరితోపాటు ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా తో పాటు అన్ని పత్రికల ప్రతినిధులు హాజరు కాగలరని కోరారు.ఇట్టి కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ ఏం జనార్ధన్,టి జి శ్రీనివాస్,వైస్ చైర్మన్ టీ కరుణాకర్,తాలూకా కన్వీనర్ నక్క బాల్ రాజ్ యాదవ్ నిర్వహణ కమిటీ సభ్యులు గొర్ల రాము,చిన్నంతుల అనంతం, బాదేపల్లి సిద్ధార్థ,కొమ్ము వెంకన్న బాబు,మందారం నరసింహులు,నర్సింలు గౌడ్,గంట్లవెల్లి సుమన్ తదితరులు తెలిపారు.



# ఘనంగా చిట్యాల మాజీ ఎంపీపీ కొలను సునీత వెంకటేష్ గౌడ్ జన్మదిన వేడుకలు

**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 15:**చిట్యాల మాజీ ఎంపిపి కొలను సునీత-వెంకటేష్ గౌడ్ జన్మదిన వేడుకలో నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరై వారికి శుభాకాంక్షలు తెలియజేశారు..

# ఐవిఎఫ్ నాయకులు రవీందర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కుంభం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 15:** యాదాద్రి భువనగిరి పట్టణానికి చెందిన ఐవీఎఫ్ రాష్ట్ర నాయకులు తాటిపల్లి రవీందర్ జన్మదిన సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.ఎమ్మెల్యే మాట్లాడుతూ వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.

# టంగుటూరు జిపఉపాలో హిందీ దివస్ కార్యక్రమం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 15:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం రోజున హిందీ దివస్ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కోడం రమదేవి పాల్గొని మాట్లాడుతూ హిందీ భాష జాతీయ భాష అని ఇది భారతదేశాన్ని భారతీయులందరినీ కలిపేటటువంటి భాషని హిందీ భాష ప్రాముఖ్యతను గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులచే చేయబడిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు డ్రాయింగ్, పెయింటింగ్ , వకృత్వం, వ్యాసరచన మొదలగు కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో రవికుమార్, శ్రీనివాస్, కుమారస్వామి, వెంకటేష్, జయశ్రీ ,లింగయ్య, మహమ్మద్ పాల్గొన్నారు, చివరగా హిందీ ఉపాధ్యాయులు మహమ్మద్ ఖాజా అలీని ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులందరూ ఘనంగా సత్కరించారు.

# ఉపాధ్యాయ రంగంలో జనార్ధన్ రెడ్డి గారి సేవలు మరువలేనివి

## - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 15:** మొగిలిగిద్ద గ్రామంలోని స్థానిక ఠాకూర్ ఫంక్షన్ హాల్ లో ఉపాధ్యాయులు జనార్ధన్ రెడ్డి సార్ గారి పదవి విరమణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి హాజరై జనార్ధన్ రెడ్డి దంపతులను సన్మానించడం జరిగింది.విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ జనార్ధన్ రెడ్డి సేవలు మరువలేనివి ఎంతో మంది జనార్ధన్ రెడ్డి సార్ దగ్గర విద్యను అభ్యసించిన విద్యార్థులు ఎంతో మంది వివిధ రంగాల్లో స్థిరపడ్డారని అని అన్నారు.జనార్దన్ రెడ్డి మంచి ఆరోగ్యంగా ఉండాలని ఆ భగవంతుణ్ణి కోరుకుంటున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మోహన్ సింగ్, చిట్టెం లక్ష్మీకాంత్ రెడ్డి, చేగు సుధాకర్ అప్ప, రంగన్న గౌడ్,తదితరులు ఉన్నారు.



# ములుగు పట్టణంలో దుబాసి లక్ష్మీ నరసమ్మకు నివాళులు



**తొలి అక్షరం/ములుగు, సెప్టెంబర్ 15:**ములుగు పట్టణానికి చెందిన దుబాసి రమేష్ (బాంబే క్లాత్ స్టోర్) మాతృ మూర్తి దుబాసి లక్ష్మీ నరసమ్మ అనారోగ్యంతో కన్నుమూశారు. ఈ వార్త తెలిసిన వెంటనే బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి గారు వారి స్వగృహానికి వెళ్లి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.లక్ష్మీ నరసమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా దేవుడిని ప్రార్థిస్తున్నానని ఆమె ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి, వేములపల్లి బిక్షపతి, పోరిక విజయ్ రామ్ నాయక్, గొర్రె సమ్మయ్య, అనుమల సురేష్, వేల్పుల సత్యం, గండి కుమార్, దొడ్డపల్లి రఘుపతి, ఉయ్యాల భద్రయ్య, దూడబోయిన శ్రీనివాస్, ఎండి నాజర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# కాసీందేవిపేటలో ప్రకాష్‌కు నివాళి



**తొలి అక్షరం/ములుగు, సెప్టెంబర్ 15 :**ములుగు మండలంలోని కాసీందేవిపేట గ్రామానికి చెందిన కవ్వంపల్లి ప్రకాష్ అనారోగ్యంతో మృతి చెందగా, బిఆర్ఎస్ పార్టీ ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్మ రమేష్ రెడ్డి గారు ఆయనకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రమేష్ రెడ్డి కుటుంబానికి ఆర్థికంగా 9,000 రూపాయల సహాయం అందజేశారు.కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు భూక్య అమర్ సింగ్, మాజీ ఎంపిటిసి దేవినేని స్వామి రావు, భాస్కర్, రాజా హుస్సేన్, సుదర్శన్, సిరికొండ రవి, ఎండీ, అంకుష్, లియకత్ అలీ, అజార్, సుద్దాల రాములు, నర్సయ్య, మేడదుల ఐలయ్య, రఘునాథ్ రావు, సలేందర్ రావు, స్వామి రావు, సంపత్, ప్రభాకర్, కటుకూరి రవి, యాటల సాంబయ్య తదితర పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీరామ్ నగర్ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్...

● కాలనీలో డ్రైనేజీ సమస్య పరిష్కారం



**తొలి అక్షరం/సంగారెడ్డి జిల్లా సెప్టెంబర్ 15 :** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీలో ఈ రోజు ఉదయం కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ హెచ్ఎం డబ్ల్యూ ఎస్ అండ్ ఎస్ బి మేనేజర్ అరుణ్ కుమార్, జిహెచ్ఎంసి శానిటైజేషన్ సూపర్వైజర్ పవన్ SFA సాయి లతో కలసి పర్యటించడం జరిగింది.ఈ సందర్భంగా కాలనీలో పలు చోట్ల డ్రైనేజీ లైను చెత్తా చెదారంతో పేరుకుపోయి మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుందని కార్పొరేటర్ జిహెచ్ఎంసి సిబ్బందిని పురమాయించి పూడికతీత పనులు చేయించడం జరిగింది.అనంతరం కాలనీలో జిహెచ్ఎంసి పారిశుధ్య కార్మికులు కాలనీలోని రోడ్లను సరిగా ఉడవడంలేదని కాలనీవాసులు తెలియజేయగా కార్పొరేటర్ జిహెచ్ఎంసి పారిశుద్ధ కార్మికులతో మాట్లాడుతూ, కాలనీలోని రోడ్లను ప్రతి రోజూ చెత్త లేకుండా ఉడావాలని, పనిలో అలసత్వం సహించబోమని ఆదేశించారు.



# నా నియోజకవర్గ ప్రజల అభ్యర్థనలే నాకు ప్రాధాన్యం

● పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ● ఎమ్మెల్యేకి ఘన స్వాగతం ● సూర్య తండా,ఎక్యా తండా గ్రామాలకు కొత్త బస్సు సర్వీసు ప్రారంభం







**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్15:** నా నియోజకవర్గ ప్రజల అభ్యర్థనలే నాకు ప్రాధాన్యం మీ అవసరాలను తీర్చడమే నా ధ్యేయం అని పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి స్పష్టం చేశారు.దశాబ్దాలుగా రవాణా సౌకర్యం కోసం ఎదురుచూస్తున్న రాయపర్తి మండలంలోని సూర్య తండా, ఎక్యా తండా గ్రామ ప్రజల కల ఎట్టకేలకు నెరవేరింది. పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి సోమవారం వరంగల్ - సూర్య తండా -ఎక్యా తండా - అన్నారం మీదుగా నడిచే నూతన బస్సు సర్వీసును ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో భాగంగా ఈ బస్సు సర్వీసు ప్రారంభించినట్టు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలిపారు. విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, గృహిణులు సహా ప్రతి ఒక్కరికీ ఈ సేవలు ప్రయోజనకరంగా ఉంటాయని ఆమె పేర్కొన్నారు.తండా గ్రామాల అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు.ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కట్టుబడి ఉన్నానని హామీ ఇచ్చారు. నూతన బస్సు సర్వీసు ప్రారంభం సందర్భంగా గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు.చాలా కాలంగా తమకు ఎదురైన రవాణా సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరకడంతో వారు ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులు ఇకపై తమ విద్యాసంస్థలకు, రైతులు మార్కెట్లకు, ఇతరులు వరంగల్ వంటి పట్టణాలకు సులభంగా చేరుకోగలుగుతారని వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.యశస్విని రెడ్డి కృషితోనే ఇది సాధ్యమైందని, తమ కల నిజమైందని వారు పేర్కొన్నారు.ఈ బస్సు సర్వీసు స్థానిక ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకువస్తుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు హాజరయ్యారు.

# గొర్రెలు,మేకలకు ఉచితంగా నట్టల మందులు పంపిణీ చేయాలి

## గొర్రెల మేకల పెంపకందారుల సంఘం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 15:**తెలంగాణ రాష్ట్రంలోని గొర్రెలు,మేకలకు ప్రభుత్వం ఉచితంగా నట్టల మందులు పంపిణీ చేయాలని గొర్రెలు మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి దయ్యాల నర్సిహ్మ డిమాండ్ చేశారు.సోమవారం గొర్రెలు మేకల పెంపకందారుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సమావేశం మద్దెపురం రాజు అధ్యక్షతన భువనగిరిలో జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా గొర్రె,మేకలకు నట్టల నివారణ మందులు ఇవ్వడం లేదన్నారు. తప్పని పరిస్థితిలో గొర్రెల పెంపకందారులు వేలాది రూపాయలు సొంత డబ్బులు వెచ్చించి ప్రైవేట్ మెడికల్ షాపుల్లో కొనుగోలు చేసి వాడుతున్నారు.గొర్రెల కాపరుల్లో ఎక్కువ శాతం నేటికీ నిరక్షరాస్యులుగా ఉండటం వల్ల వీరి అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని కొన్ని మెడికల్ కంపెనీలు,మెడికల్ షాపుల యజమానులు నకిలీ నాసిరకం మందులు కట్టపెడుతున్నారు. ఫలితంగా నట్టల నివారణ జరగటం లేదు.క్రమంగా జీవాల్లో ఉత్పత్తి సామర్థ్యం తగ్గుతుంది. అదేవిధంగా గొర్లకాపరులు ఆర్థికంగా నష్టపోయి అప్పుల పాలవుతున్నారు. మందుల కొనుగోలు కోసం ప్రభుత్వం టెండర్లు పిలిచి రేట్లు కాంట్రాక్టులు ఫైనల్ చేసినప్పటీకీ,నట్టల మందులు మాత్రం పంపిణీ చేయడం లేదు.ఇటీవల కేవలం 30శాతం గొర్రెలకు మాత్రమే బ్లూటంగ్ వాక్సిన్ చేశారు.నట్టల నివారణ మందులు ఇవ్వకుండా వరుసగా వ్యాక్సినేషన్ చేస్తుండటంతో జీవాలు బలహీనపడుతాయని గొర్రెల కాపరులు భయపడుతున్నారు.ఓ వైపు నట్టల నివారణ మందు త్రాగించిన వారం రోజుల తర్వాత వ్యాక్సినేషన్ చేస్తే ఉపయోగముంటుందని పశువైద్య నిపుణులు సూచిస్తున్నారు.కానీ ప్రభుత్వం మాత్రం పెడచెవిన పెడుతున్నట్లు కనపడుతుంది.దీంతో ప్రభుత్వ సొమ్ము కూడా వృధా అయ్యే అవకాశం ఉంది.కాబట్టి నట్టల మందుల డోసు ధరను కనీసం రూ.5/- లకు పెంచి,అన్ని రకాల మందులకు సరిపడా బడ్జెట్‌ను ఇవ్వాలని,నాణ్యమైన మందులను మాత్రమే కొనుగోలు చేయాలని,వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా ఉచితంగా నట్టల మందును త్రాగించాలని,కొత్త డ్రగ్స్‌ను ప్రవేశపెట్టాలని,నట్టల మందును సంవత్సరానికి 4 సార్లు డ్రగ్స్ మార్చి ఇవ్వాలని,నట్టల నివారణ కార్యక్రమానికి మరియు వ్యాక్సినేషన్ కార్యక్రమానికి అనుసంధానం చేయాలని కోరారు.ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు బుడుమ శ్రీశైలం, సహాయ కార్యదర్శులు కొండె శ్రీశైల,మద్దెపురం బాలనర్సయ్య, జిల్లా కమిటీ సభ్యులు పాక జహాంగీర్, నారీ వెంకటేష్,జెనిగెల యాదయ్య,కడారి క్రిష్ణ పాల్గొన్నారు.

# సురక్షిత ప్రాంతాల్లోనే ఇందిర మహిళ నిర్మించుకోవాలి

● విడతలవారీగా ఇందిరమ్మ ఇండ్ల మంజురు: మంత్రి సీతక్క





**తొలి అక్షరం/ములుగు, సెప్టెంబర్ 15:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదల కోసం నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను విడతల వారీగా అర్హులందరికీ మంజూరు చేయడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకునే లబ్ధిదారులు సురక్షిత ప్రాంతాల్లోనే నిర్మించుకోవాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం మోట్లగూడెం, ఎస్.ఎస్.తాడ్వాయి మండలం వెంగలపూర్ గ్రామంలో పలు గ్రామాలకు చెందిన అర్హులైన ఇందిరమ్మ లబ్ధిదారులకు నిర్మాణ పట్టాలను జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్. తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలని లక్ష్యంతో రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇండ్ల నిర్మాణ కార్యక్రమాలు చేపట్టిందని, మొదటి దఫలో చేపట్టిన ఇండ్ల నిర్మాణ కార్యక్రమాలు పూర్తి కావస్తున్నాయని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన ప్రతి ఒక్క లబ్ధిదారుడు నిర్ణీత సమయంలో ఇండ్లను నిర్మించుకోవాలని, నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడానికి ముందు రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల మహిళలకు లక్ష రూపాయల ఆర్థిక సాయం చేయడానికి ముందుకు వచ్చిందని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు రాని అర్హులైన లబ్ధిదారులు ఆందోళన చెందవద్దని, దశలవారీగా ఇండ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ జిల్లాలో పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతోందని తెలిపారు. రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆధ్వర్యం లో ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతున్నాయని అన్నారు. జిల్లాలో ఇప్పటికే బేస్మెంట్ లెవల్ కు చేరిన ఇండ్లకు సంబంధించి సొమ్ము ఖాతాలో జమ చేసామని అన్నారు. డి పి ఓ దేవ్ రాజ్, ఎం పి డి ఓ లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ కేవలం ఉద్యోగానికే సేవలకు కాదు

## ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

## మొగిలిగిద్ద పాఠశాలలో జనార్దన్ రెడ్డి పదవి విరమణ మహోత్సవం

## ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 15:** ఏ రంగంలోనైనా పదవి విరమణ సహజమని విరమణ కేవలం ఉద్యోగానికెనని వారి సేవలు సమాజా శ్రేయస్సుకు ఎల్లపుడు అందించాలని ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి.మొగిలిగిద్ద పాఠశాలలో ఉపాధ్యాయలు జనార్దన్ రెడ్డి పదవి విరమణ మహోత్సవానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఉపాధ్యాయులు జనార్దన్ రెడ్డి గారికి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తూ వారిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ సమాజ శ్రేయస్సులో ఉపాధ్యాయుల పాత్ర వెలకట్టలేనిదని వారు అందించిన సేవల ద్వారా అన్ని రంగాలకు నాణ్యమైన ఉద్యోగులను అందించడంలో ముఖ్యపాత్ర ఉపాధ్యాయులదేనని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తనయుడు రామక్రిష్ణ,మాజీ ఎంపిటిసి రాధాకృష్ణ,బీఆర్ఎస్ నాయకులు ఎలికట్ట శేరి శ్రీనివాస్ రెడ్డి మరియు మొగిలిగిద్ద పాఠశాల యాజమాన్యం, గ్రామ నాయకులు గుట్ట రాజు,అన్వారీ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే శంకర్ ఔదార్యం

**షాద్ నగర్ అసెంబ్లీకి "శంషాబాద్ లిమ్స్ హాస్పిటల్" అంబులెన్స్ సేవలు**

**ఎమ్మెల్యే శంకర్ బావమరిది డాక్టర్ రామ్ రాజ్ సహకారంతో..**

**కష్టం రానివ్వను.. నష్టం జరగనివ్వను..!**

**ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే నా లక్ష్యం..**

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెల్లడి**

**త్వరలో ఉచితంగా నాలుగు ఉమ్మడి మండలాలకు ఉచిత అంబులెన్స్ సేవలు**

**తన నియోజకవర్గంలో విద్యా, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత**



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 15:** అనారోగ్య పరిస్థితుల వల్ల ఎవరికి కష్టం రాకూడదు.. ఏ కుటుంబానికి కూడా ప్రాణ నష్టం జరగకూడదు.. ప్రస్తుతం ఇదే నా ముందున్న లక్ష్యం.. అందుకే అసెంబ్లీలో ప్రజల ఆరోగ్య రక్షణ లక్ష్యంగా ఉమ్మడి మండలానికి ఒకటి చొప్పున అదనంగా నాలుగు అంబులెన్స్ సేవలను ఏర్పాటు చేయనున్నట్లు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యే శంకర్ బావమరిది డాక్టర్ రామ్ రాజ్ వారి సహకారంతో ఎంతో ఔదార్యంతో శంషాబాద్ లిమ్స్ ప్రైవేట్ ఆసుపత్రి సౌజన్యంతో ఏర్పాటు చేస్తున్న ఈ అంబులెన్స్ లను కేశంపేట, ఫరూక్ నగర్ మండలాలతో పాటు, ఉమ్మడి మండలాలైన కొందుర్గుకు చౌదరి గూడలకు కలిపి ఒకటి, కొత్తూరు, నందిగామ మండలాలకు కలిపి మరొకటి ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. వీటిలో డ్రైవర్ సదుపాయం, నర్సు సదుపాయంతో పాటు, ఆక్సిజన్, వెంటిలేటర్ వంటివి ఇతర అత్యవసర వైద్య సదుపాయాల ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. దీనికి సంబంధించిన ఖర్చు మొత్తం తామే భరించనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. అంబులెన్స్ ల కోసం గ్రామీణ ప్రజలు గంటల తరబడి వేచి ఉండి ప్రాణం మీదికి తెచ్చుకుంటున్న నేపథ్యంలో ఆ నష్టాన్ని నివారించేందుకే ఒక్కో అంబులెన్స్ కు 10 నుంచి 15 లక్షల ఖర్చుతో ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. విద్యారంగానికి, వైద్య రంగానికి



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలి ప్రాధాన్యత ఇస్తున్నారని, తాను కూడా అదే రీతిలో తన నియోజకవర్గంలో ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. సమస్యలతో బాధపడే రోజులను ఈ అంబులెన్స్ వాళ్లు కోరుతున్న చోటుకి తీసుకువెళ్లి వైద్య సేవలు అందిస్తాయని వెల్లడించారు. ఒక్క రూపాయి కూడా వాళ్ల నుంచి తీసుకోకుండా సేవ చేయడం జరుగుతుందన్నారు. క్యాంపు కార్యాలయం ద్వారా కూడా ఆపరేటింగ్ విధానం పెడతామని, ఇక్కడ ఇబ్బందులు ఉన్నా వెంటనే అంబులెన్స్లను అలర్ట్ చేస్తామని అన్నారు. త్వరలో కమ్యూనిటీ ఆసుపత్రి కూడా 100 పడకలతో అందుబాటులోకి వస్తుందని ఆయన అన్నారు. డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. షాద్ నగర్ కమ్యూనిటీ ఆసుపత్రికి నిత్యం 1300 పైగా రోగులు వస్తుంటారని, అదేవిధంగా కొందుర్గు, కేశంపేట, చౌదరిగుడా, నందిగామ, చించోడు, బూర్గుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి 2000 నుంచి 2500 మంది రోగులు వస్తుంటారని వెల్లడించారు. అందరికీ అందుబాటులో ఉండేలా ఎమ్మెల్యే నిర్ణయం తీసుకున్నారని, ఆసుపత్రి తరఫున ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. నేతలు మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, రఘునాయక్, బాలరాజు గౌడ్, అగనూరు బస్వం, ముబారక్, రవికుమార్, ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రి కార్య నిర్వహణాధికారి విష్ణువర్ధన్, హెల్త్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ జె. శ్రీనివాసులు, లింగారెడ్డిగూడెం అశోక్,ముబారక్ అలీ ఖాన్, సయ్యద్ ఖదీర్, సత్తయ్య పాల్గొన్నారు.

# కందివనంలో అర్హత ఉన్నా వికలాంగులకు దక్కని ఇందిరమ్మ ఇల్లు

**మహబూబ్ నగర్ ఎమ్మెల్సి నవీన్ రెడ్డి**

**కందివనం, మొగిలిగిద్దలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

**నేరుగా లబ్ధిదారుల గ్రామానికి వెళ్లి స్థానిక నాయకుల చేతుల మీదుగా చెక్కులు అందజేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

**కందివనం మొగిలిగిద్ద గ్రామాలలో పలువురిని పరామర్శించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 15:** షాద్ నగర్ నియోజకవర్గం లోని ఫరుక్ నగర్ మండలం కందివనం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు రాని అర్హులైన వికలాంగుల కోరిక మేరకు వారి గృహాలలో పర్యటించారు ఎమ్మెల్సి నవీన్ రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో అభాగ్యులకు మరియు వికలాంగులకు కూడా ఇండ్లు ఇయ్యలేకపోయారని అర్హత ఉన్న కూడా ఇల్లు ఇవ్వకుండా రాజకీయ కక్షకు పాల్పడుతున్నారని ఇకమీదటైనా వికలాంగులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఇండ్లను ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు ఎమ్మెల్సి నవీన్ రెడ్డి. అదేవిదంగా కందివనం గ్రామానికి చెందిన వడ్డే పాండు మరియు మొగలిగిద్ద గ్రామానికి చెందిన రాగపురం ప్రశాంత్ లకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసు ద్వారా మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారుల గ్రామానికి



వెళ్లి స్థానిక నాయకుల చేతుల మీదుగా అందజేశారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. కందివనం గ్రామంలో దూస మల్లేష్ చిన్న కుమారుడు ప్రమాదవాష్యత్తు ఇటీవలి కాలంలో చెరువులో పడి మృతి చెందిన కారణంగా వారి ఇంటికి వెళ్లి దూస మల్లేష్ కు మనోధైర్యం కల్పించారు. అలాగే గ్రామానికి 105 ఏండ్ల పిడికిరాల బాలమ్మను కలిసి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు ఎమ్మెల్సి నవీన్ రెడ్డి.అలాగే మొగిలిగిద్ద గ్రామానికి చెందిన ఆర్ఎంపి డాక్టర్ అంజయ్య వాళ్ళ అక్క సత్యమ్మ ఇటీవల కాలంలో మరణించిన కారణంగా వారి నివాసనికి వెళ్లి అంజయ్యకు మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో కొందుర్గు జడ్పిటిసి తనయుడు రామకృష్ణ, మొగిలిగిద్ద మాజీ ఎంపిటిసి రాధాకృష్ణ,కందివనం మాజీ సర్పంచులు శివ జ్యోతి, అమృనాయక్,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎల్లికట్ట శేరి శ్రీనివాస్ రెడ్డి,కంది వనం గ్రామ కమిటీ అధ్యక్షులు శంకరయ్య గౌడ్, కంటెస్టెంట్ సర్పంచ్ శివ శంకర్, నాయకులు గోపాల్ గౌడ్, ఆంజనేయులు,వెంకట్ రెడ్డి, కుర్వ పెంటయ్య, గుట్ట రాజు, అన్వారీ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేటర్ల వేతనాలు సకాలంలో చెల్లించాలి

**తొలి అక్షరం/హన్మకొండ సెప్టెంబర్ 15:** సూర్య పేట జిల్లా ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ సోమిరెడ్డి రెండు నెలల నుండి జీతాలు రాక ఇల్లు గడవ లేని పరిస్థితిలో తీవ్ర మనస్తాపం చెంది రైలు కింద పడి మృతి చెందడం జరిగింది. హసన్ పర్తి మండల యంపిడిఓ రవి, ఆపరేటర్లు కలసి కీ..శే..ఏలేటి సోమి రెడ్డి చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యంపిడిఓ, ఆపరేటర్లు మాట్లాడుతూ నెల నెల జీతం రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం ఈ పంచాయతీ ఆపరేటర్ ల వేతనాలు ఆపకుండా సకాలంలో అంద జేయాలని మృతి చెందిన సోమిరెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల జిల్లా అధ్యక్షుడు మోడెం తిరుపతి, ఆపరేటర్లు సంగీత, కిరణ్, ప్రణయ్, మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవంగా అశోక్ నగర్ సైనిక్ కళాశాల విద్యార్థుల ర్యాలీ

**- ప్రిన్సిపాల్ జి. సురేందర్**

**తొలి అక్షరం/నర్సంపేట సెప్టెంబర్ 15:** 2007లో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సెప్టెంబరు 15వ తేదీని అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవంగా నిర్వహించాలని నిర్ణయించింది. ప్రజాస్వామ్య సూత్రాలను ప్రోత్సహించి మరియు సమర్థించే ఉద్దేశ్యంతో అన్ని సభ్య దేశాలను సముచిత పద్ధతిలో జరుపుకోవాలని పిలుపునిచ్చింది.ఈ స్ఫూర్తి తో అశోక్ నగర్ సైనిక్ కళాశాల విద్యార్థులు గ్రామప్రజలలో ప్రజాస్వామ్యం పట్ల అవగాహన పెంచుటకొరకు ప్రజాస్వామ్య నినాదాలతో గ్రామంలో ర్యాలీని చేపట్టారు. ఈ ర్యాలీ లో కళాశాల ప్రిన్సిపాల్ జి. సురేందర్ , డిగ్రీ వైస్ ప్రిన్సిపాల్ మేడమ్ నలిగంటి అనూష డిగ్రీ అధ్యాపకులు డా. మైత్రి రాములు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ అమలులో పాలకుల కుట్ర.

**రోస్టర్ విధానం వల్ల మాలలకు అన్యాయం.**

**మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్.**

**తొలి అక్షరం/పెద్దపల్లి సెప్టెంబర్ 15:**ఎస్సీ వర్గీకరణ అమలులో పాలకుల కుట్ర ఆగలేదని, దీంతో మాలలకు అన్యాయం జరిగిందని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ అన్నారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో మాల మహా నాడు జిల్లా అధ్యక్షుడు మద్దెల నర్సయ్య అధ్యక్షతన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పాలకుల గెలుపు కోసం పాటు పడితే ఏప్రిల్ 18 న ముఖ్యమంత్రి జీఓ ఇచ్చి అన్యాయం చేశారని అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి మాలలు వ్యతిరేకం కాదని, సామాజిక న్యాయం జరగటం లేదని విమర్శించారు.

# సేవా పక్షం విజయవంతం చేయాలి



**• బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్15:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి దేశవ్యాప్తంగా నిర్వహించే సేవా పక్షం కార్యక్రమాలను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జాతీయ, రాష్ట్ర పార్టీల ఆదేశాల మేరకు ఖిలా వరంగల్ మండలంలో మండల అధ్యక్షులు అర్జున్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కో-కన్వీనర్లు సంగీత్, కర్నె రవీందర్, మండల సేవా పక్షం కన్వీనర్ చంద్రమోహన్ పాల్గొన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణతో పాటు వరంగల్ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం డాక్టర్ వన్నాల మాట్లాడుతూ...భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 17 నుండి అక్టోబర్ 2 వరకు తలపెట్టిన సేవాపక్షం కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.అదేవిధంగా సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించాలని అన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ పుట్టిన రోజు సందర్భంగా చేపడుతున్న ఈ కార్యక్రమంలో చేయవల్సిన కొన్ని కార్యక్రమాలు మహిళా మోర్చా తరుపున చిత్రాలేఖణం,స్వతంత్ర సమరయోధులు, పద్మశ్రీ అవార్డు గ్రహీతలకు సన్మానించుకోవడం,మండల స్థాయి లో స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టాలని, దివ్యంగులను సన్మానించుకొనుట, దీన దయాల్ జన్మదిన పురస్కరించుకొని ప్రతి ఇంట్లో మొక్క నాటడం ద్వారా ఈ 15 రోజులు చేయవల్సిందిగా పార్టీ ఆదేశించడంతో మండల నేతలకు చెయ్యవాల్సిన కార్యక్రమాలను డాక్టర్ వన్నాల వెంకట రమణ వివరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, కందిమల్ల మహేష్ , సిద్ధం నరేష్,మోహన చారి జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్యమే లక్ష్యంగా 'స్వస్థ నారీ - సశక్త్ పరివార్ కార్యక్రమాలు



**• వరంగల్ జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ ప్రకాష్**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్15:** మహిళల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ, ఈ నెల 17 నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు 'స్వస్థ్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్' (ఆరోగ్య మహిళ, శక్తివంతమైన కుటుంబం) కార్యక్రమాన్ని జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు వరంగల్ జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ ప్రకాష్ తెలిపారు.ఈ కార్యక్రమ అమలుపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలోని మీటింగ్ హాల్‌లో వైద్యాధికారులతో ఒక అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు ఆదేశాల మేరకు జరిగిన ఈ సమావేశంలో డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ...కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు మహిళలకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించేందుకు ఈ కార్యక్రమం చేపడుతున్నామన్నారు. ఈ 15 రోజులపాటు నిర్దేశించిన ఆసుపత్రులలో స్పెషలిస్ట్ వైద్యులచే పరీక్షలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ శిబిరాలలో అధిక రక్తపోటు, మధుమేహం, ఓరల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ పరీక్షలతో పాటు రక్తదాన శిబిరాలు కూడా నిర్వహిస్తారు. అలాగే, రక్తహీనత నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై యుక్తవయస్సు బాలికలకు, మహిళలకు అవగాహన కల్పిస్తామన్నారు. అన్ని పాఠశాలలు, గురుకులాలు, కళాశాలల్లో విద్యార్థినులకు రక్తహీనత స్క్రీనింగ్ పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమాలపై ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేయాలని, షెడ్యూల్ ప్రకారం వైద్య శిబిరాలను నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ఈ శిబిరాల నిర్వహణకు ప్రైవేటు డాక్టర్ల అసోసియేషన్ల సహకారాన్ని కూడా తీసుకుంటామని తెలిపారు. వివిధ ప్రభుత్వ విభాగాలు తమ సహకారాన్ని అందించాలని కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రకాష్, ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ ఆచార్య, డాక్టర్ విజయకుమార్, వైద్యాధికారులు, పల్లె దావఖానల వైద్యాధికారులు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# మరో క్రేజీ ప్రాజెక్టును ఓకే చేసిన శివగామి

అందానికి అందం, అభినయానికి అభినయం ఉన్న నటీమణుల్లో రమ్యకృష్ణ కూడా ఒకరు. సౌత్ ఎవర్‌గ్రీన్ హీరోయిన్ గా ఆమె అందుకున్న క్రేజ్ అంతా ఇంతా కాదు. 55 ఏళ్ల వయసులో కూడా రమ్యకృష్ణ మరింత అందంగా కనిపిస్తూ, మంచి స్టార్‌డమ్ తో కెరీర్లో ముందుకెళ్తున్నారంటే అది అనుకున్నంత చిన్న విషయమేమీ కాదు. మామూలుగా హీరోయిన్లకు ఇండస్ట్రీలో ఎక్కువ కెరీర్ ఉండదంటుంటారు. కానీ రమ్యకృష్ణ దాన్ని తప్పని నిరూపించారు. నిరూపిస్తూనే వస్తున్నారు. బాహుబలితో మరింత పాపులర్ బాహుబలి తర్వాత రమ్యకృష్ణ మరింత పాపులర్ అయ్యారు. ఇప్పటికీ ఒక్కో సినిమాకు రూ.3-4 కోట్ల రెమ్యూనరేషన్ తీసుకుంటూ తన మార్కెట్ ను పెంచుకుంటూ వెళ్తున్నారు. తన మార్కెట్, క్రేజ్ ను దృష్టిలో పెట్టుకుని రమ్యకృష్ణ చాలా సెలెక్టివ్ గా సినిమాను ఎంచుకుంటూ వస్తుండగా, ఇప్పుడు ఆమె మరో క్రేజీ ప్రాజెక్టును ఓకే చేసినట్టు కన్ఫర్మ్ అయింది. దుల్కర్- పూజా హెగ్డే జోడీగా సినిమా రీసెంట్ గా కొత్త లోక సినిమాతో నిర్మాతగా బ్లాక్‌బస్టర్ ను అందుకున్న మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్ తో దసరా, ది ప్యారడైజ్ నిర్మాతలు సినిమాస్ ఇటీవలే ఓ తెలుగు సినిమాను అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. ఆ సినిమాలో దుల్కర్ కు జోడీగా బుట్టబొమ్మ పూజా హెగ్డేను ఎంపిక చేసి, ఆ విషయాన్ని కూడా అధికారికంగా ప్రకటించారు. దుల్కర్ సల్మాన్ కెరీర్లో 41వ సినిమాగా తెరకెక్కనున్న ఈ సినిమాకు ఇప్పటికే మంచి హైప్ ఏర్పడగా ఈ సినిమా నుంచి మేకర్స్ మరో అనౌన్స్‌మెంట్ ఇచ్చారు. ఈ సినిమాలో ప్రముఖ నటి రమ్యకృష్ణ కూడా నటించనున్నారని తెలుపుతూ ఇవాళ ఆమె బర్త్ డే సందర్భంగా మేకర్స్ ఆ విషయాన్ని అనౌన్స్ చేస్తూ ఆమెకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. మరి ఈ సినిమాలో రమ్యకృష్ణ ఎలాంటి పాత్రలో నటించనున్నారనే విషయాలను మేకర్స్ త్వరలోనే అనౌన్స్ చేయనున్నారు. రవి నేలకుడిటి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాకు జీవి ప్రకాష్ సంగీతం అందిస్తున్నారు.



### హ్యాకర్ల వలలో స్టార్ హీరో ఉపేంద్ర..

# డెలివరీ పేరుతో ఫోన్లు హ్యాక్!






ప్రముఖ కన్నడ నటుడు, రియల్ స్టార్ ఉపేంద్ర, ఆయన భార్య ప్రియాంక సైబర్ నేరగాళ్ల బారిన పడ్డారు. డెలివరీ పేరుతో ఫోన్ చేసిన కేటుగాళ్లు, వారిద్దరి మొబైల్ ఫోన్లను హ్యాక్ చేశారు. ఈ షాకింగ్ విషయాన్ని స్వయంగా ఉపేంద్రే సోషల్ మీడియా ద్వారా వెల్లడించి, తమ అభిమానులను, ప్రజలను అప్రమత్తం చేశారు.వివరాల్లోకి వెళితే, ఉపేంద్ర భార్య ప్రియాంకకు ఒక అపరిచిత వ్యక్తి నుంచి ఫోన్ కాల్ వచ్చింది. ఆమె ఆర్డర్ చేసిన వస్తువు డెలివరీ కోసం కాల్ చేస్తున్నట్లు నమ్మబలికాడు. డెలివరీ ప్రక్రియ పూర్తి కావాలంటే కొన్ని హ్యాష్‌ట్యాగ్‌లు, నంబర్లను ఫోన్‌లో ఎంటర్ చేయాలని సూచించాడు. అది నిజమని నమ్మిన ఆమె, అవతలి వ్యక్తి చెప్పినట్లే చేయడంతో ఫోన్ హ్యాకింగ్‌కు గురైందని ఉపేంద్ర తెలిపారు. ఆ తర్వాత కొద్దిసేపటికే తన ఫోన్ కూడా హ్యాక్ అయిందని ఆయన వివరించారు.ఈ ఘటనపై ఆయన ఎక్స్ వేదికగా ఒక వీడియోను పోస్ట్ చేశారు. "నా భార్య ఫోన్, ఆ తర్వాత నా ఫోన్ హ్యాక్ అయ్యాయి. మా ఫోన్ నంబర్ల నుంచి గానీ, సోషల్ మీడియా ఖాతాల నుంచి గానీ ఎవరైనా మిమ్మల్ని డబ్బులు అడిగితే దయచేసి స్పందించవద్దు. అలాంటి మెసేజ్‌లు లేదా కాల్స్ వస్తే ఏమాత్రం డబ్బు పంపొద్దు" అని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ మోసంపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. సెలబ్రిటీలకే ఇలాంటి పరిస్థితి ఎదురవడంతో, సామాన్య ప్రజలు ఆన్‌లైన్ మోసాల పట్ల మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని ఈ ఘటన గుర్తుచేస్తోంది.

# పవన్ కల్యాణ్ 'ఓజీ' నుంచి 'గన్స్ అండ్ రోజెస్'...

### దద్దరిల్లిపోయే మ్యూజిక్ మస్తీ!






పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'ఓజీ' నుంచి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'గన్స్ అండ్ రోజెస్' పాట సోమవారం విడుదలైంది. పాట విడుదలైన క్షణం నుంచే సోషల్ మీడియాలో ప్రభంజనం సృష్టిస్తూ, యూట్యూబ్‌లో రికార్డు వ్యూస్‌తో దూసుకుపోతోంది. పవన్ కల్యాణ్ స్టైల్, తమన్ అందించిన పవర్‌ఫుల్ సంగీతానికి అభిమానులు ఫిదా అవుతున్నారు.ఇప్పటికే విడుదలైన 'హంగ్రీ చీతా' గ్లింప్స్‌లో చిన్న బిట్‌గా వినిపించి అంచనాలను ఆకాశానికి చేర్చిన ఈ పాట, ఇప్పుడు పూర్తి స్థాయిలో శ్రోతలను ఉర్రూతలూగిస్తోంది. సంగీత దర్శకుడు తమన్ తనదైన బీట్స్‌తో అదరగొట్టగా, హర్ష రాసిన సాహిత్యం పాటకు మరింత బలాన్నిచ్చింది. "ఈ పాటకు అడిక్ట్ అవ్వడం ఖాయం" అని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేసింది.ఈ పాటతో సినిమాపై అంచనాలు మరింత పెరగ్గా, ప్రమోషన్ల వేగాన్ని పెంచేందుకు మేకర్స్ సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా ఈ నెల 18న 'ఓజీ' థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ట్రైలర్‌లో పవన్ కల్యాణ్ సరికొత్త మేనరిజమ్స్, డైలాగ్ డెలివరీ చూడొచ్చని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. సుకుమార్ రెడ్డి దర్శకత్వంలో, ఎమ్. వెంకటేశ్వర రెడ్డి ప్రొడక్షన్‌లో డి. శివప్రసాద్ రెడ్డి బ్యానర్‌పై ఈ చిత్రం తెరకెక్కుతోంది. సెప్టెంబర్ 25న 'ఓజీ' ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది.



# రెండో బిడ్డ పుట్టాక గందరగోళంలో పడిపోయా

### : ఇలియానా ఎమోషనల్

ఒకప్పుడు తెలుగు తెరపై అగ్ర కథానాయికగా వెలిగిన గోవా బ్యూటీ ఇలియానా ప్రస్తుతం మాతృత్వాన్ని ఆస్వాదిస్తున్నారు. గతేడాది మైఖేల్ డోలన్‌ను వివాహం చేసుకున్న ఆమె, ఇద్దరు పిల్లలకు తల్లి అయ్యారు. అయితే, రెండో బిడ్డకు జన్మనిచ్చిన సమయంలో తాను ఎదుర్కొన్న మానసిక సవాళ్ల గురించి ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. ఆ అనుభవం తాను ఊహించిన దానికంటే చాలా కష్టంగా ఉందని ఆమె పేర్కొన్నారు.

తొలి బిడ్డ కోవా ఫీనిక్స్ డోలన్ పుట్టినప్పుడు అంతా కొత్తగా, సాఫీగా అనిపించిందని ఇలియానా తెలిపారు. "ఒంటరి మహిళ జీవితం నుంచి ఒక్కసారిగా తల్లిగా మారిపోయాను. ఆ మార్పును అంగీకరించి, బిడ్డ ఆలనాపాలనపై దృష్టి పెట్టాను" అని ఆమె వివరించారు. కానీ, రెండో బిడ్డ కీను రాఫే డోలన్ పుట్టిన తర్వాత పరిస్థితి పూర్తిగా మారిపోయిందని ఆమె వెల్లడించారు. ఆ సమయంలో తీవ్రమైన మానసిక గందరగోళానికి గురైనట్లు ఇలియానా చెప్పుకొచ్చారు.ప్రస్తుతం విదేశాల్లో నివసిస్తున్న తనకు స్నేహితులెవరూ అందుబాటులో లేకపోవడంతో ఆ సమయంలో చాలా ఒంటరిగా అనిపించిందని ఇలియానా ఆవేదన వ్యక్తం చేశారు. "ఎలాంటి మద్దతు లేకుండా ఒంటరిగా ఉండటం ఒక సవాల్‌గా మారింది. ముంబైని, అక్కడి నా స్నేహితులు అందించిన మానసిక స్థైర్యాన్ని చాలా మిస్ అవుతున్నాను" అని ఆమె అన్నారు.ఇక కెరీర్ విషయానికొస్తే, 2024లో విడుదలైన 'దో ఔర్ దో ప్యార్' అనే హిందీ చిత్రంలో ఆమె చివరిసారిగా కనిపించారు. ఆ తర్వాత మరే కొత్త ప్రాజెక్టుకు అంగీకరించలేదు. ప్రస్తుతం తన పూర్తి సమయాన్ని పిల్లల పెంపకానికే కేటాయిస్తున్నానని, వారు కొంచెం పెద్దయ్యాక తిరిగి కెరీర్‌పై దృష్టి సారిస్తానని ఇలియానా స్పష్టం చేశారు. మాతృత్వంలో లభించే ఆనందం మరెక్కడా దొరకదని, తన కుటుంబంతో గడిపే ప్రతి క్షణం ఎంతో ప్రత్యేకమైనదని ఆమె పేర్కొన్నారు.

# ఒక ఫ్లాప్‌కే అలా దిగజారాలా?

### : దర్శకుడు మారుతి సంచలన వ్యాఖ్యలు



ప్రముఖ దర్శకుడు మారుతి చేసిన కొన్ని వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఒక సినిమా ఫ్లాప్ అయితే కొందరు దర్శకులు చేస్తున్న పనుల పట్ల ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సినిమా ఆడకపోతే చెప్పుతో కొట్టుకోవడం, సినిమాలు మానేస్తానని ప్రకటించడం వంటి పిచ్చి పనులతో ఎందుకు ఇంతలా దిగజారాలని ఆయన ప్రశ్నించారు. ఇలాంటి చర్యలు బాధ కలిగిస్తున్నాయని అన్నారు.అంకిత్ కొయ్య, నీలఖి జంటగా నటించిన 'బ్యూటీ' చిత్రం ప్రీ-రిలీజ్ వేడుకకు మారుతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవలి ఒక సంఘటనను పరోక్షంగా ప్రస్తావించారు. "ఒక దర్శకుడు తీసిన 'త్రిబాణదారి బార్బరిక్' సినిమా ఆడలేదని చెప్పుతో కొట్టుకున్నాడు. ఆ టైటిల్ ఎవరికీ అర్థం కాదని చెప్పినా వినలేదు. ఆయనేదో ట్రాన్స్‌లో, దేవుడిననే ఫీలింగ్‌లో ఉన్నాడు. ఆయన నమ్మకాన్ని కాదనలేకపోయా. కానీ సినిమా ఫ్లాప్ అయిందని అలా చేయడం చూసి చాలా బాధేసింది" అని మారుతి తన ఆవేదనను పంచుకున్నారు.కళాకారులను తయారుచేసే వాళ్లు ఇలాంటి పనులు చేయకూడదని ఆయన హితవు పలికారు. ప్రేక్షకులు థియేటర్లకు రావాలని కొందరు వింతగా ప్రవర్తిస్తున్నారని, బూతులు మాట్లాడుతున్నారని అన్నారు. "ఒక సినిమా ఆడకపోతే మరో సినిమా ఆడుతుంది. అంతేకానీ ఇంతగా దిగజారాలా?" అని ఆయన ప్రశ్నించారు.ఈ క్రమంలో తన కెరీర్‌పై వస్తున్న విమర్శలపైనా మారుతి స్పందించారు. "నన్ను చాలామంది బూతు డైరెక్టర్ అంటుంటారు. నేను రాసినన్ని మీనింగ్ ఫుల్ డైలాగ్స్ ఎవరూ రాయలేరు. కానీ కుటుంబాలు సినిమాకు రావాలనే ఉద్దేశంతో అలాంటివి రాయడం లేదు. ఇప్పుడు అదే బూతు డైరెక్టర్ 400 కోట్ల రూపాయల బడ్జెట్‌తో ప్రభాస్‌తో 'ది రాజాసాబ్' సినిమా తీస్తున్నాడు. నా ఎదుగుదల చూడండి. ఒక ఫ్లాప్ తర్వాత ప్రభాస్ లాంటి పాన్ ఇండియా హీరో పిలిచి మరీ అవకాశం ఇచ్చారంటే ఊరికే కాదు. ఆయన మనసులో నేనున్నాను" అంటూ తన ప్రస్థానాన్ని గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతం మారుతి చేసిన ఈ వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# ధనుష్ 'ఇడ్లీ కొట్టు'



కుబేర'తో బ్లాక్ బస్టర్ సక్సెస్‌ని అందుకున్న నేషనల్ అవార్డ్ విన్నింగ్ సూపర్ స్టార్ ధనుష్ 'ఇడ్లీ కొట్టు' సినిమాతో అలరించబోతున్నారు. ధనుష్ హీరో, డైరెక్టర్‌గా చేస్తున్న ఈ చిత్రాన్ని డాన్ పిక్చర్స్, వండర్‌బార్ ఫిలిమ్స్ బ్యానర్స్‌పై ఆకాష్ బాస్కరన్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. డైరెక్టర్‌గా ధనుష్‌కి ఇది నాలుగో మూవీ. ఈ చిత్రం తెలుగు, తమిళ్‌లో ఒకేసారి అక్టోబర్ 1న రిలీజ్ కానుంది. చాలామంది ఈ సినిమా తెలుగు రైట్స్ కోసం పోటీ పడ్డారు. ఫైనల్‌గా ధనుష్ కెరీర్‌లోనే భారీ మొత్తానికి శ్రీ వేదక్షర మూవీస్ తెలుగు రైట్స్‌ని దక్కించుకుంది.శ్రీ వేదక్షర మూవీస్ బ్యానర్ ద్వారా నిర్మాత రామారావు చింతపల్లి తెలుగులో ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. నిర్మాత రామారావు చింతపల్లి మాట్లాడుతూ.. 'ఈ సినిమాని అక్టోబర్ 1న ధనుష్ కెరీర్‌లోనే ఎక్కువ థియేటర్స్‌లో గ్రాండ్‌గా రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నాము. ఈ సినిమా తెలుగు రైట్స్ మాకు ఇచ్చినందుకు ధనుష్‌కి, టీంకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము' అని అన్నారు. నిత్యా మీనన్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో అరుణ్ విజయ్, షాలిని పాండే, సత్యరాజ్, రాజ్‌కిరణ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.